Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 331 | హైదరాబాద్ | శనివారం 17 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

పొంగులూటే!



అట్టుడికిన హస్తిన

- సీజేపీ తిరంగా ర్యాలీకి భారీగా తరలివచ్చిన యువత
- మోదీ, జ్ఞానేశ్‌కుమార్‌లకు వ్యతిరేకంగా సీజేపీ నినాదాలు
- సీజేపీ నేత దీపేంకర్, ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరా అరెస్ట్
- జంతర్‌మంతర్ నుంచి కన్నాట్ ప్లేస్ వరకు బలగాల మోహరింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 16 (ప్రజాతీర్పు)

జై హింద్ నినాదాలతో సెంట్రల్ ఢిల్లీ మారుమోగింది. శుక్రవారం కన్నాట్‌ప్లేస్, మండి హౌస్, పాలికా బజార్‌లకు వేలాదిగా విద్యార్థులు, యువత త్రివర్ణ పతాకాలతో తరలివచ్చారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని -2వ పేజీలో



ఫిబ్రవరి నాటికే వేసవి!

- ఎల్‌నినో తెచ్చిన ముప్పు..
- తెలంగాణలో 18, ఏపీలో 25శాతం లోటు వర్షపాతం
- 1901 తర్వాత అత్యంత వేడి నెలగా 2026 ఆగస్టు రికార్డు
- క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయన నివేదిక వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 16 (ప్రజాతీర్పు)

ఎల్‌నినో కారణంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఫిబ్రవరి నాటికే వేసవి పరిస్థితులు తలెత్తుతాయని క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ వెల్లడించింది. భారతదేశంపై 1950 తర్వాత ఎల్‌నినో ముప్పు తీవ్రంగా ఉందని.. ఇప్పటికే లోటు వర్షపాతం నమోదవగా.. వెచ్చని చలికాలం రబీ పంటలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. మట్టిలో తేమ తగ్గడం, భూగర్భ జలాలు క్షీణించడం, రిజర్వాయర్లలో నీటి కొరత కారణంగా వచ్చే రబీతో పాటు వేసవి పంటలు -2వ పేజీలో




ఎముకలు విరగ్గొట్టగలరేమో.. సత్యాగ్రహాన్ని భగ్నంచేయలేరు

- పోలీసుల దౌర్జన్యాలపై రాహుల్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబరు 16 (ప్రజాతీర్పు)

ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వైదొలగాలనే డిమాండ్‌తో బుధవారం ఢిల్లీలో ఆందోళనకు దిగిన విద్యార్థులపై భద్రతా బలగాలు దారుణంగా ప్రవర్తించాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరగా ఢిల్లీ పోలీసులు -2వ పేజీలో



ఆయన గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేవలం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుడు. ఆయన వ్యాపారం కూడా అంతే.. ఇప్పుడు కాంగ్రెస్ లో కీలక నాయకుడు.. ఒక మాటలో చెప్పాలంటే సీ ఎం తరువాత సెకండ్ ప్లేస్. అన్ని తానే నడిపిస్తారని బయట టాక్.. అయితే, మూడేళ్ళ క్రితం సాధారణ బిల్డర్ అయినా పొంగులేటి ఎదిగిన క్రమం మాత్రం అసామాన్యం. ప్రభుత్వం లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆయన తన సామ్రాజ్యం విస్తరించారాని బీ ఆర్ ఎస్ ఆరోపిస్తోంది.

పొంగులేటి ఎదుగుదల అసామాన్యం

- మూడేళ్లలో ఆకాశమే హద్దుగా..
- అధికారంలోకి వచ్చిన తరువాత పెరిగిన ఆస్తులు
- హాట్ టాపిక్ గా ఆయన దూకుడు
- అన్ని అనుమానాలే
- ఎం చేయలేని స్థితి లో రేవంత్ రెడ్డి
- కదిలిస్తే కొంపకు చేటు అని భయం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఇంత జరుగుతున్నా సీ ఎం రేవంత్ రెడ్డి పొంగులేటి వ్యవహారం లో వేలు పెట్టడం లేదు.ఎన్ని ఆరోపణలు వచ్చినా వినినట్లు వదిలేస్తున్నారు. కలగజేసుకుంటే మొదటికే ముప్పు వస్తుందని ఆయన భయపడుతున్నారు. దీనితో పొంగులేటి ఆడింది ఆట.. పాడింది పాటగా సాగుతుంది. ప్రభుత్వంలో అత్యంత కీలకమైన రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ ప్రాజెక్ట్స్ వ్యాపార దూకుడు ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. 1991లో ప్రారంభమైన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ దశాబ్దాల పాటు కేవలం ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిలు, జాతీయ రహదారుల కాంట్రాక్టులకే పరిమితమైన సంస్థ. అలాంటి సంస్థ అకస్మాత్తుగా హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో అత్యంత ఖరీదైన గగనతల నిర్మాణాలను శాసించే స్థాయికి ఎదగింది. ఇది సాధారణ వ్యాపార వృద్ధిగా ఎవరూ చూడలేకపోతున్నారు. మూడేళ్ల కిందట రియల్ ఎస్టేట్ మార్కెట్లో ఒక చిన్నపాటి ఉనికి మాత్రమే ఉన్న కుటుంబ వ్యాపారం.. నేడు ఏకంగా వేల కోట్ల రూపాయల టర్నోవర్‌తో మెగా ప్రాజెక్టులను ఒకదాని వెంట ఒకటి ఎలా ప్రారంభిస్తోందన్న ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

అప్పట్లో అంతంతమాత్రం

సరిగ్గా మూడేళ్ల వెనక్కి వెళ్లి చూస్తే.. 2022-23 నాటికి హైదరాబాద్ ప్రైమ్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో రాఘవ సంస్థ పేరు కేవలం ఇతర బిల్డర్లతో చిన్నపాటి జాయింట్ వెంచర్లలో తప్ప స్వతంత్రంగా ఎక్కడా పెద్దగా -2వ పేజీలో

వేములవాడ పూల సింగిడి



- ఘనంగా సద్దుల బతుకమ్మ
- ఏడవ రోజు ఇక్కడ ప్రత్యేకత

(ప్రజాతీర్పు ప్రతినిధి, వేములవాడ)

వేములవాడ పట్టణం పూల సింగిడి గా మారింది. ఇక్కడ బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి మూలవాగు వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ తెప్ప వరకు స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ బతుకమ్మను తీసుకెళ్లారు. అక్కడ బతుకమ్మను ప్రతిష్ఠించి వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో వేములవాడ ప్రత్యేకతే వేరు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజుల పాటు సాగుతుండగా.. వేములవాడలో మాత్రం ఏడు రోజుల్లోనే సద్దుల బతుకమ్మను నిర్వహించడం ఆనవాయితీగా -2వ పేజీలో



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్, అక్టోబరు 16 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్లు, విద్యావంతులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్నీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపై శుక్రవారం తెలంగాణభవన్‌లో -2వ పేజీలో

ఫీల్ సీపోర్ట్ ఇస్తాం ప్లాంట్ పెట్టండి

- హ్యుందాయ్ కార్ల కంపెనీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- తయారీ రంగానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తాం
- కార్ల తయారీకి అనువైన ప్రదేశంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం
- హ్యుందాయ్ ప్రతినిధి బృందానికి సీఎం హామీ
- త్వరలో ఆర్ అండ్ డీ కేంద్రానికి భూమిపూజ చేస్తామన్న కంపెనీ
- పెండింగ్ అనుమతులు వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 16 (ప్రజాతీర్పు)

తెలంగాణలో హ్యుందాయ్ కార్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ సంస్థ యాజమాన్యాన్ని కోరారు. తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రదేశంగా తీర్చిదిద్దడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. శుక్రవారం



హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (హెచ్ఎంఐఈ) మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యూన్ చో నేతృత్వంలోని ప్రతినిధులు ఎంసీఆర్‌ఐ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సీఎంతో సమావేశమయ్యారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రానికి -2వ పేజీలో

అట్టుడికిన హస్తిన



(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ నిరసన కారులు కన్నాట్ ప్లేస్‌లో భారీ జాతీయ జెండాను ప్రదర్శించారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 'లెహ్రా దో తిరంగా'ర్యాలీ నేపథ్యంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటైంది. కన్నాట్‌ప్లేస్‌కు బయలుదేరిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను, మండి హౌస్ వద్ద అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఏ) అధ్యక్షురాలు నేహా బోరాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు, కన్నాట్ ప్లేస్ పరిసర ప్రాంతాల్లో 2వేల మంది నిరసనకారులు గుమికూడటంతో పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించడం గందరగోళానికి దారితీసింది.

దీప్కేకు పోలీసుల నోటీసు

శుక్రవారం ఉదయం ఢిల్లీ పోలీసులు నిరసన ర్యాలీని విరమించుకోవాలంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు నోటీసు జారీ చేశారు. ఆయన బస చేస్తున్న ఎన్సీపీ (ఎస్పీ) నేత అనీష్ గవాండే నివాసానికి వెళ్లి ఈ నోటీసు అందజేశారు. కన్నాట్ ప్లేస్‌లో ర్యాలీ నిర్వహించవద్దని, నిషేధాజ్ఞలను ఉల్లంఘించవద్దని సూచించారు. నోటీసును స్వీకరించిన దీప్కే నిరసనను విరమించుకునేందుకు అంగీకరించలేదు. జాతీయ జెండాను ప్రదర్శించడం నేరమా? అంటూ ఆంక్షలను ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్నా నిరసనగా పరిగణించి అడ్డుకోవడం ఎందుకని పోలీసులను ప్రశ్నిస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అభిజీత్ కన్నాట్‌ప్లేస్‌కు చేరుకునే అవకాశం ఉండటంతో పోలీసులు నోటీసు అందజేసిన కొద్దిసేపటికే అదుపులోకి తీసుకుని, జఫర్‌కలాన్ ఠాణాకు తరలించారు. మరోవైపు, కన్నాట్ ప్లేస్‌లో గుమిగూడిన నిరసనకారులను చెదరగొట్టారు. ర్యాలీ నేపథ్యంలో సెంట్రల్ పార్క్ లోపల, వెలుపల భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. అదేవిధంగా, మండీ హౌస్ వద్ద ఏఐఎస్ఏ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులు, యువత గుంపులుగా చేరడం, వారిని పోలీసులు చెదరగొట్టడం కొనసాగాయి. సుమారు 150 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కన్నాట్‌ప్లేస్‌కు భారీగా చేరుకున్న నిరసనకారులు పోలీసుల అణచివేత చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నించినా అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపించారు. ప్రధాని మోదీ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో అక్కడికి స్థానిక వ్యాపారులు భారీ సంఖ్యలో వచ్చి, సీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య కొన్ని నిమిషాల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఇరు వర్గాల వారిని అక్కడ నుంచి పంపించేశారు.

ఆంక్షల వల్లే వ్యాపారాలకు నష్టం: దీప్కే

ఢిల్లీలో తాము అశాంతిని ప్రేరేపిస్తున్నామన్న ఆరోపణలను అభిజీత్ దీప్కే ఖండించారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం అరాచకం కాదని, అది ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాథమిక హక్కు అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. శాంతియుత నిరసనల వల్ల వ్యాపారాలు దెబ్బతినవని, ప్రభుత్వం నగరాన్ని మూసివేయడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించడం వల్లే వ్యాపార కార్యకలాపాలకు నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. 'ఈ దేశంలో త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించినందుకు జైలుకు వెళ్లాల్సి వస్తే, అందుకు కూడా సిద్ధంగా ఉన్నాం'అని దీప్కే గతంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వ్యాఖ్యానించిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

మద్దతుగా జేఎన్‌యూ, డీయూ విద్యార్థులు

సీజేపీ నిరసనకు మద్దతుగా జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ), ఢిల్లీ విశ్వవిద్యాలయం (డీయూ) సహా వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా నిరసనలో పాల్గొన్నారు. వీరిలో ఏఐఎస్ఏకు అనుబంధం లేని విద్యార్థులు సైతం ఉన్నట్లు సమాచారం. వారు ఉమ్మడి వేదికపై ర్యాలీగా కదిలి సెంట్రల్ పార్క్ సమీపానికి చేరుకున్నారు. కన్నాట్ ప్లేస్, జంతర్ మంతర్ పరిసరాల్లో పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించారు. బారికేడ్లతో రాకపోకలను నియంత్రిస్తూ పరిస్థితిని పర్యవేక్షించారు.

నిరసనలే వివాదానికి కారణం

సీజేపీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా గతంలో జంతర్ మంతర్ వద్దకు వెళ్లి నినాదాలు చేయడం ఈ వివాదానికి ప్రధాన కారణంగా మారింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని వారు నినాదాలు చేశారు. మూసివేసిన జంతర్ మంతర్‌లో నిరసన తెలిపినందుకు వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ కేసులో ఇద్దరినీ కోర్టు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపించింది. దీంతో సీజేపీ నాయకత్వం పోలీసుల చర్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును పరిమితం చేస్తున్నారని ఆరోపిస్తూ తిరంగా ర్యాలీకి పిలుపునిచ్చింది.

ఫిబ్రవరి నాటికే వేసవి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంలో పడతాయని తెలిపింది. ఎల్‌నినోకు తోడుగా వాతావరణ మార్పులు, భూతాపం తీవ్రం కావడంతో ఉష్ణోగ్రతల గణనీయంగా పెరగడంతో పాటు నీటి సంక్షోభం తీవ్రమయ్యే ప్రమాదముందని హెచ్చరించింది. ఇప్పటికే వరి, చెరకు, పత్తి పంటల సాగులో లోటు నమోదైంది. భారత్‌పై ఎల్‌నినో ముప్పేట ముప్పు పేరిట శుక్రవారం అధ్యయన నివేదిక విడుదల చేసింది. సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతల్లో 2024లో నమోదైన రికార్డును 2026-27 ఏడాది తిరిగి రాస్తుందని వెల్లడించింది. ఈ ఏడాది చివరి నాటికి ఎల్‌నినో గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని, దీని ప్రభావం 2027లోనూ ఉంటుందని వివరించింది. 1901 తరువాత అత్యంత వేడి నెలగా 2026 ఆగస్టు నిలిచిందని పేర్కొంది. భూతాపం పెరగడంతో గత ఎల్‌నినో కన్నా ఇది తీవ్రంగా మారింది.

44 శాతం జిల్లాల్లో లోటు వర్షపాతం

నైరుతి రుతుపవనాలు గత దశాబ్దంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత బలహీనంగా మారాయి. దీంతో 13 శాతం లోటు వర్షపాతం నమోదైంది. దేశంలోని 44 శాతం జిల్లాల్లో అత్యంత లోటు ఉంది. లోటు వర్షపాతం, సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలతో వడగాడ్పుల తీవ్రత పెరుగుతోంది. ఈ ఉష్ణోగ్రతలు మానవ ఆరోగ్యం, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక, ఏపీ, రాజస్థాన్, మహారాష్ట్రల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. వరి, గోధుమ, పత్తి, చెరకు ఉత్పత్తిపై ప్రభావంతో పాటు హైడ్రోపవర్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 2026-27 ఏడాదికి 373.93 మిలియన్ టన్నులుగా నిర్ణయించింది. ఇది గతేడాది కన్నా 2.63 తక్కువ.

1901 తరువాత అత్యంత తీవ్రమైన ఎల్‌నినో..

దేశానికి ప్రధానమైన రెండు వర్షపాత ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. దక్షిణ ద్వీపకల్పం, తూర్పు-ఈశాన్య రాష్ట్రాల్లో లోటు వర్షపాతం నెలకొంది. తూర్పు-ఈశాన్య ప్రాంతాల్లో 1901 తరువాత అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. గత పదేళ్లలో 9 ఏళ్లూ ఇక్కడ ప్రతికూల వర్షపాతమే. దక్షిణ ద్వీపకల్పంలో సాధారణ వర్షపాతం 716 మి.మీ.కాగా 542 మి.మీ. నమోదైంది. ఇది 1901 తరువాత నాలుగో తక్కువ వర్షపాతం. 1918లో నమోదైన 435.8 మి.మీ. అత్యంత తక్కువ. కర్ణాటకలో 30శాతం, కేరళలో 28, ఏపీలో 25, తమిళనాడులో 20, తెలంగాణలో 18శాతం లోటు ఉంది. రాయలసీమలో 40శాతం, కర్ణాటకలోని రామనగర జిల్లాలో 91శాతం లోటు నెలకొంది. ఎల్‌నినో పరిస్థితుల్లో 14 అల్పపీడనాలు.. 77 అల్పపీడన ప్రాంత రోజులను అందించాయి. అయితే ఇవేవీ బంగాళాఖాతంలో ఏర్పడినవి కావు. పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన వ్యవస్థలకు సంబంధించినవి. వీటి వల్ల మధ్య, వాయవ్య భారత్‌లో సాధారణ వర్షపాతం నమోదైంది. మరోవైపు రుతుపవనాల ప్రవర్తనలో మార్పులు వచ్చాయి. నిలకడగా అందుతున్న తేమ కారణంగా సాధారణం కన్నా ఎక్కువ సమయాన్ని భూమిపై గడుపుతున్నాయి. దీంతో స్వల్పకాలంలో ఎక్కువ వర్షపాతం నమోదవుతోంది.

మూడు పంటలపై అధిక ప్రభావం

ఎల్‌నినో ప్రభావం మూడు పంటలపై ఎక్కువగా పడింది. ఇందులో తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం బాగా తగ్గింది. ఖరీఫ్‌లో ఈ ఏడాది అక్టోబరు ఐదో తేదీ వరకు పరిశీలిస్తే వరి, చెరకు, పత్తి విస్తీర్ణం తగ్గింది. పప్పు దినుసులు, నూనె గింజల సాగు 2025-26 కంటే గణనీయంగా పెరిగింది. వర్షాభావాన్ని తట్టుకొనేలా రైతులు ఇతర పంటలవైపు మొగ్గు చూపారని స్పష్టమవుతోంది. అయితే వరి సాగు గణనీయంగా పడిపోయింది. తెలంగాణ (4.26 లక్షల హెక్టార్లు), కర్ణాటక (4.23), ఉత్తర్‌ప్రదేశ్(1.84), మధ్యప్రదేశ్(1.75), ఆంధ్రప్రదేశ్(1.7),తమిళనాడు (1.41), మహారాష్ట్ర(1.15), ఝార్ఖండ్(లక్ష హెక్టార్లు)లలో తగ్గింది. ప్రధాన సవాలు ఏంటంటే వర్షపాతం లోటు కాదు, అంతటా ఒకేలా లేకపోవడం, రుతపవనాలు ఆలస్యం, డ్రైస్పెల్స్(వర్షానికి-వర్షానికి మధ్య అంతరాయం) ముఖ్యమైనవి. దీనివల్ల భూమిలో తేమశాతం తక్కువ కావడంతో పాటు వర్షాభావం వల్ల భూగర్భజలాల రీఛార్జిపై ప్రభావం చూపింది.

ఫుల్ సపోర్ట్ ఇస్తాం ప్లాంట్ పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

కొద్ది నెలల్లోనే భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. హ్యుందాయ్ కంపెనీకి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణ భౌగోళికంగా దేశం మధ్యలో ఉందని, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన నగరమని ముఖ్యమంత్రి వివరించారు. దేశంలోని ఆరు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్ సురక్షితమైన, జీవించడానికి అనుకూలమైన కాస్మోపాలిటన్ నగరంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాల తోపాటు భవిష్యత్తులో ఓడ రేవులకు హైస్పీడ్ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు. పెరి--అర్బన్ రీజియన్ (ప్యూర్) వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ, రాబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు హాజరు కావాలని ఆహ్వా?వనించారు. హ్యుందాయ్ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యూన్ చో మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సాంకేతిక, అధునాతన ఇంజినీరింగ్ కేంద్రంగా మరింత బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్--2047 విజన్‌కు అనుగుణంగా ఉందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో తమ సంస్థ భాగస్వామిగా కొనసాగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు కె.రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 2024 ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. అనంతరం 2025 జూన్‌లో హ్యుందాయ్ ఆర్‌అండ్‌డీ కేంద్రం ప్రతిపాదనకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్)లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో హ్యుందాయ్ గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటు కానుంది. 678 ఎకరాల్లో విడతల వారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. ఈ సంస్థకు హైదరాబాద్‌తో రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. హైటెక్ సిటీలోని కేంద్రం అధునాతన వాహన ఇంజినీరింగ్‌కు మద్దతునిస్తూ కీలక ఆర్ అండ్ డీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.ల ఈ సామర్థ్యాలను మరింత విస్తరించేలా జహీరాబాద్‌లో గ్లోబల్ ఆర్ అండ్ డీ, మెగా టెస్టింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం ద్వారా వాహనాల రూపకల్పన, పరీక్షలు, పనితీరు, ధ్రువీకరణ, నాణ్యతా ప్రమాణాల పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం కలగనుంది. హ్యుందాయ్ అధునాతన సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది.

పొంగులూటీ!

(మొదటి పేజీ తరువాయి)

వినిపించలేదు. రాయదుర్గం సమీపంలో మొదలుపెట్టిన ఐరిస్ బై రాఘవ స్కై-విల్లా ప్రాజెక్ట్ ఒక్కటే వారి ఖాతాలో ఉన్న ఏకైక హై-ఎండ్ ప్రాజెక్ట్. కానీ, గత రెండున్నర మూడేళ్ల వ్యవధిలో.. మరీ ముఖ్యంగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో చక్రం తిప్పే స్థాయికి చేరిన తర్వాత ఈ రియల్ ఎస్టేట్ గ్రాఫ్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఆయన కుమారుడు హర్ష రెడ్డి, సోదరుడు ప్రసాద్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న సంస్థ.. అకస్మాత్తుగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, తెల్లాపూర్, కొల్లూరు వంటి అల్ట్రా-లగ్జరీ హబ్‌లలో ఏకధాటిగా అరడజనుకు పైగా మెగా ప్రాజెక్టులను మార్కెట్లోకి వదలింది.ఈ స్వల్ప వ్యవధిలోనే తెల్లాపూర్‌లో 8.2 ఎకరాల్లో 36 అంతస్తుల వేవ్ , కొల్లూరులో కోట్ల రూపాయల విలువైన లగ్జరీ విల్లా ప్రాజెక్ట్ సేజ్ , నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 60 అంతస్తులకు పైగా ప్లాన్ చేసిన భారీ టవర్ల సింక్, అదే ప్రాంతంలో 63 అంతస్తుల ట్విన్ టవర్ల నోవా , కోకాపేట్ ప్రైమ్ జోన్‌లో 9.4 ఎకరాల్లో 58 అంతస్తుల నాలుగు స్కైస్క్రాపర్లతో కూడిన లింక్ వంటి భారీ వెంచర్లు వరుసకట్టాయి. హైదరాబాద్‌లోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలుగా పేరుగాంచిన కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లలో ఒక్కో ఎకరం ధర వంద కోట్ల రూపాయలకు పైగా పలుకుతుంటే.. పదుల కొద్దీ ఎకరాల భూములను సమీకరించేందుకు వేల కోట్ల మూలధనం ఎక్కడి నుంచి వచ్చిందన్నది ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న. దశాబ్దాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో పాతుకుపోయిన దిగ్గజ డెవలపర్లు సైతం ఒక్కో మెగా ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి ఆచితూచి అడుగులు వేస్తుంటే.. రాఘవ గ్రూప్ మాత్రం ఏకంగా 60 అంతస్తుల ఆకాశహర్మ్యాలను లెక్కలేనన్ని నిర్మించే స్థాయికి ఎలా చేరింది? అన్నది సగటు ప్రజలకు వచ్చే సందేహం.

అన్నీ వేగంగా క్లియరెన్స్

అంతేకాకుండా, అంతస్తుల అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలి క్లియరెన్సులు, రెరా ఆమోదాలు, మున్సిపల్ శాఖ నుంచి 60 అంతస్తుల ఎత్తుకు సంబంధించిన ప్రత్యేక జీవోలు ఇంత శరవేగంగా ఎలా మంజూరవుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంలో ఉన్నత హోదా, భూములు-లేఅవుట్లను నియంత్రించే రెవెన్యూ, మున్సిపల్ అధికార యంత్రాంగంపై ఉన్న పట్టు వల్లే ఈ అనుమతులు క్షణాల్లో దూసుకుపోతున్నాయా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో క్లియరెన్సుల కోసం సాధారణ బిల్డర్లు ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు ఉన్న వేళ.. కేవలం ఒకే ఒక్క గ్రూప్‌కు చెందిన భారీ ప్రాజెక్టులకు మాత్రం రెడ్ కార్పెట్ ఎలా పరుస్తున్నారన్న దానికి సమాధానం అందరికీ తెలిసే ఉంటుంది.



ముంబై వేదికగా
భారత్-అమెరికా ద్వైపాక్షిక చర్చలు

మార్కో రూబియోతో చర్చించనున్న జైశంకర్

న్యూఢిల్లీ: అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మధ్య అక్టోబర్ 20న ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ముంబై వేదికగా జరిగే ఈ సమావేశాన్ని భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) ధ్రువీకరించింది. ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని తెలిపింది. ఇందులో భాగంగా ఇంధన, రక్షణ రంగాలు, వాణిజ్యం, పెట్టుబ డులు, సూతన సాంకేతికత అంశాలపై ఇరు దేశాల నేతలు విస్తృతంగా చర్చించనున్నారు. అనంతరం ముంబైలో జరిగే అమెరికా స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవ వేడుకలకు జైశంకర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మార్కో రూబియో ఐదు రోజుల ప్రాంతీయ పర్యటనలో భాగంగా ఉజ్బెకిస్తాన్‌లోని సమర్‌కండ్ సందర్శించిన తర్వాత భారత్‌కు రానున్నారు. భారత్‌లో ముంబై, గుజరాత్‌లోని జామ్‌నగర్‌లను మాత్రమే సందర్శించనున్నారు. ఈ చర్చలకు న్యూఢిల్లీ వేదికను తప్పించడం మీద ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై ఎంఈఏ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. విదేశీ ప్రతినిధులకు దేశ రాజధానిలోనే కాకుండా వివిధ నగరాల్లో ఆతిథ్యం ఇవ్వడం సంప్రదాయంగా వస్తోందన్నారు. ఈ నెల 19--20 తేదీల్లో అధికారిక పర్యటన నిమిత్తం ముంబై రానున్న యూఏఈ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు ఆతిథ్యం అనంతరం రూబియోతో చర్చిస్తారని తెలిపారు.

సౌదీలోని భారత పౌరులకు కొత్త అడ్వైజరీ

న్యూఢిల్లీ: సౌదీ అరేబియాలోని తన పౌరులకోసం భారత్ కొత్త అడ్వైజరీని జారీ చేసింది. వైమానిక దాడుల సమయంలో ఇళ్లలోనే ఉండాలని, స్థానిక అధికారుల సూచనలను పాటించాలని, జరుగుతున్న సంఘటనలకు సంబంధించిన వీడియోలు లేదా వార్తలను ప్రచారం చేయకుండా ఉండాలని సూచించింది. పౌర మౌలిక సదుపాయాలపై హౌతీ తిరుగుబాటుదారుల డ్రోన్, క్షిపణి దాడులతో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసింది. కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై అక్టోబర్ 10న జరిగిన దాడిలో ఒక భారత జాతీయుడు మరణించగా, 11 మంది భారతీయులతో సహా పలువురు గాయపడ్డారు. గాయపడిన భారతీయుల్లో ఇద్దరు ఐసీయూలో, మరొకరు హై డిపెండెన్సీ యూనిట్, మరో నలుగురు జనరల్ వార్డులో చికిత్స పొందుతున్నారని, ఒకరు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపింది.

అత్యవసరమైతేనే ప్రయాణం..

కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు నిలిచిపోయాయి. దమ్మామ్, జెడా, మదీనా నుంచి విమానాలు అంతరాయాలతో నడుస్తున్నాయి. భారతీయ విమానయాన సంస్థలైన ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, అకాసా ఎయిర్, ఇండిగో నేటి వరకు సౌదీ అరేబియాకు, సౌదీ అరేబియా నుంచి విమాన సర్వీసులను నిలిపివేశాయి.

ఎముకలు విరగ్గొట్టగలరేమో..
సత్యాగ్రహాన్ని భగ్నంచేయలేరు

(మొదటి పేజీ తరువాయి)

తిరస్కరించారన్నారు. పోలీసులు ప్రజాస్వామ్యయుతంగా నిరసనలకు దిగిన వారి ఎముకలను విరగ్గొట్టగలరేమోకానీ, వారి సత్యాగ్రహాన్ని మాత్రం భగ్నం చేయలేరని రాహుల్ పేర్కొన్నారు. హోం మంత్రి అమిత్ షా సారథ్యంలోని ఢిల్లీ పోలీసుల అమానుష చర్యలకు అడ్డుకట్ట వేస్తామని, ఇందుకు బాధ్యులైన ప్రతి అధికారిపైనా న్యాయబద్ధంగా పోరాడుతామని స్పష్టం చేశారు. బుధవారం జరిగిన నిరసన సందర్భంగా పోలీసుల దౌర్జన్యాలకు బలైన కాంగ్రెస్ అనుబంధ ఎన్ఎస్‌యూఐకు చెందిన కొందరు విద్యార్థులను కలిసి మాట్లాడిన వీడియోను శుక్రవారం ఆయన ఎక్స్‌లోపోస్ట్ చేశారు. 'మా విద్యార్థులపై దాడికి దిగిన పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ఢిల్లీ పోలీసులు నిరాకరించారు. కేరళకు చెందిన అథిర, రాజస్తాన్‌కు చెందిన రితు తదితరులను ఢిల్లీ పోలీసులు కొట్టారు. వీరిపై కేసులు పెట్టాలని కేరళ హోం మంత్రి చెన్నితాల, రాజస్తాన్ పీసీసీ చీఫ్ దోతాస్రాను కోరాను. కేరళలో ఇప్పటికే జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది'అని రాహుల్ వివరించారు. వీటిపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని, మరోసారి ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడాలనుకునే అధికారులకు ఇదో గుణపాఠం అవుతుందని వ్యాఖ్యానించారు.

వేములవాడ పూల సింగిడి

(మొదటి పేజీ తరువాయి)

వస్తోంది. ఈ ప్రత్యేకత కారణంగా శుక్రవారం వేములవాడలో సందడి నెలకొంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా మహిళలంతా ఉదయాన్నే తలస్నానాలు ఆచరించి, పూజలు చేసిన అనంతరం ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. రంగురంగుల పుష్పాలతో పేర్చిన బతుకమ్మలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో
కాంగ్రెస్ ఓటమి ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన భారాస ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో కేటీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించి నేతలకు దిశానిర్దేశం చేశారు.

కుప్పకూలిన సహకార వ్యవస్థ: కేటీఆర్

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార వ్యవస్థ కుప్పకూలిందని కేటీఆర్ విమర్శించారు. కొండూరు రవీందర్‌రావు, నల్లవెల్లి అశోక్ నేతృత్వంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధుల బృందంతో శుక్రవారం కేటీఆర్‌తో సమావేశమైంది. రాష్ట్రంలోని సహకార సంఘాలు, సహకార బ్యాంకులకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సంఘాల ప్రతినిధులు కేటీఆర్‌ను కోరారు. ఈ అంశంపై తమ పార్టీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

'స్టార్టప్ వ్యవస్థకు రుటూర్ మరింతగా తోడ్పడాలి'

'రుటూర్' మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభిస్తున్న కేటీఆర్

వరంగల్ కేంద్రంగా రూపుదిద్దుకున్న స్వదేశీ మొబిలిటీ ప్లాట్‌ఫామ్ 'రుటూర్'ను కేటీఆర్ శుక్రవారం తెలంగాణభవన్‌లో ప్రారంభించారు. సాంకేతికత, ఆవిష్కరణలతో నిత్య ప్రయాణాలను మరింత మెరుగుపరచడం, ప్రయాణాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్లాట్‌ఫామ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అశోక్ స్థాపించిన రుటూర్ సంస్థలో నిఖిల్ సీఈఓగా, క్రాంతి సీఓఓగా, అక్షయ్ సీఎఫ్ఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రుటూర్ బృందానికి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. మొబిలిటీ రంగంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టడంతో పాటు.. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థకు రుటూర్ మరింతగా తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.



ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లకు ప్రత్యేక చట్టం తేవాలి

- ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

కరీంనగర్ టౌన్, అక్టోబరు 16 ప్రజా తీర్పు)

ఆర్థికంగా వెనుకబడిన పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఇందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. శుక్రవారం చొప్పదండి లో ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో రథయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల కు ప్రత్యేక చట్టం తేవాలనీ, అన్ని సామాజిక వర్గాల పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమన్యాయం కల్పించాలనీ, ఆర్థిక స్థితిగతుల అధ్యయనానికి చట్టబద్ధ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన ఉద్యమంపై సామాజిక ఉద్యమ కారుడు ప్రవీణ్ ఆరోరా చేపట్టిన దేశ వ్యాప్త బస్సు రథ యాత్రకు ఓసీ, రెడ్డి ఐకాసలు, బహుజన సంఘాలు మద్దతుగా నిలుస్తున్నాయని, ఈ యాత్ర 24న రాష్ట్రంలో ఆదిలాబాద్ , నిర్మల్, ఆర్మూర్ మీదుగా పరకాలకు చేరుకుంటుందన్నారు. పరకాలలో 50 వేల మందితో బారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి, రాష్ట్ర కో ఆర్డినేటర్ సంధి తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏనుగు చొక్కారెడ్డి , రెడ్డి సంఘం అధ్యక్షులు కొంరెల్లా రెడ్డి, కొత్త గంగా రెడ్డి, రూపెడ్డి స్కైలాబ్ రెడ్డి, కేతిరి మనిశంకరరెడ్డి, గన్ను నర్సింహా రెడ్డి, గుర్రం అంజి రెడ్డి, జంపాల నర్సయ్య, బచ్చు ఆనందం, తాళ్లపల్లి కొండయ్య, పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న డి.ఎస్.పి





ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 16 ప్రజాతీర్పు

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి, ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండగా శుక్రవారం సరస్వతీ జన్మదినమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు. చండీ హోమం అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు, మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ యువకులు దుర్గామాతను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం ప్రశంసనీయమని ఆధ్యాత్మిక భావనతో ఉంటూ నిష్ఠతో పూజలు చేసి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎలుసాని మోహన్, డిప్యూటీ తాసిల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి , రాధాకృష్ణ,, నరేందర్,మల్లేశం రాకేష్ భక్తులు పాల్గొన్నారు.



ఖిద్మత్‌కు గౌరవం.. కష్టానికి సలాం!

- దసరా సందర్భంగా 33వ డివిజన్ మున్సిపల్ కార్మికులకు పండుగ కానుకలు అందజేత
- కార్పొరేటర్ హీనా అఫ్రీన్, కో-కార్పొరేటర్ ఇక్బాల్ సికందర్ ఆధ్వర్యంలో కార్మికుల సేవలకు గుర్తింపు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 16

కరీంనగర్: హుస్సేనిపురా ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ నిత్యం ప్రజలకు సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల కృషిని గౌరవిస్తూ 33వ డివిజన్ కార్పొరేటర్ హీనా అఫ్రీన్, కో-కార్పొరేటర్ ఇక్బాల్ సికందర్ దసరా పండుగ సందర్భంగా వారికి కానుకలు అందజేశారు. పారిశుధ్య నిర్వహణలో కార్మికులు అందిస్తున్న సేవలను గుర్తించి, వారిలో మరింత ఉత్సాహాన్ని నింపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత సూపర్‌వైజర్ సంజీవ్ అన్నతో పాటు, 33వ డివిజన్ మాజీ సూపర్‌వైజర్ వాజిద్‌ను కూడా వారి బాధ్యతాయుత సేవలు, కృషిని అభినందిస్తూ దసరా కానుకలతో సత్కరించారు.

పరిశుభ్రత వెనుక కార్మికుల నిరంతర శ్రమ

హుస్సేనిపురాలో పరిశుభ్రమైన వీధులు, మెరుగైన పారిశుధ్య నిర్వహణ వెనుక మున్సిపల్ కార్మికుల శ్రమ ఎంతో ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎండ, వానలను లెక్కచేయకుండా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు వారు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్మికుల సేవలను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్పొరేటర్ హీనా అఫ్రీన్, కో-కార్పొరేటర్ ఇక్బాల్ సికందర్ అభిప్రాయపడ్డారు. నిత్యం ప్రజల జీవితాలను సులభతరం చేసే కార్మికుల కృషికి గుర్తింపుగా ఈ చిన్న ప్రయత్నం చేపట్టినట్లు తెలిపారు.

కార్మికులను గౌరవించడం మనందరి బాధ్యత

హుస్సేనిపురా ప్రజలు మున్సిపల్ కార్మికులతో గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలని, వారి కష్టాన్ని గుర్తించి ప్రోత్సహించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కాలనీలను పరిశుభ్రంగా ఉంచడం కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. కార్మికుల శ్రమే మన కాలనీ గుర్తింపు.. వారి గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత అనే సందేశంతో ఈ దసరా కానుకల కార్యక్రమం నిర్వహించారు.

కరీంనగర్‌కు గర్వకారణం.. దుబాయ్‌లో ఫిట్‌నెస్ కెరీర్‌ను విస్తరిస్తున్న సయ్యద్ అఫ్రోజ్

- రెండుసార్లు మిస్టర్ కరీంనగర్.. ఒకసారి మిస్టర్ తెలంగాణ టైటిల్ విజేత
- దుబాయ్‌లో పర్సనల్ ట్రైనింగ్, ఫిట్‌నెస్ కోచింగ్ సేవలు ప్రారంభం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 16

కరీంనగర్‌కు చెందిన ప్రముఖ బాడీబిల్డర్, ఫిట్‌నెస్ నిపుణుడు సయ్యద్ అఫ్రోజ్ తన వృత్తిపరమైన ప్రస్థానాన్ని అంతర్జాతీయ స్థాయికి విస్తరిస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లో పర్సనల్ ట్రైనింగ్, ఫిట్‌నెస్ కోచింగ్ సేవలను అందిస్తూ, ఆరోగ్యంపై ఆసక్తి ఉన్నవారికి తన అనుభవంతో మార్గనిర్దేశం చేయడానికి సిద్ధమయ్యారు. క్రమబద్ధమైన వ్యాయామాలు, శక్తి సామర్థ్యాన్ని పెంపొందించే శిక్షణ, బరువు నియంత్రణ, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన పోషకాహార సూచనల ద్వారా ఫిట్‌నెస్ లక్ష్యాలను సాధించేందుకు సహకరించనున్నారు.

రెండుసార్లు మిస్టర్ కరీంనగర్.. ఒకసారి మిస్టర్ తెలంగాణ

బాడీబిల్డింగ్ రంగంలో సయ్యద్ అఫ్రోజ్ తన ప్రతిభతో గుర్తింపు పొందారు. రెండుసార్లు మిస్టర్ కరీంనగర్ టైటిల్‌ను, ఒకసారి మిస్టర్ తెలంగాణ టైటిల్‌ను సాధించారు. అంతేకాకుండా దుబాయ్‌లో జరిగిన మసిల్‌మేనియా బాడీబిల్డింగ్ పోటీల్లోనూ పాల్గొని ఈ రంగంలో తన అనుభవాన్ని విస్తరించుకున్నారు. ఏళ్ల తరబడి క్రమశిక్షణ, నిరంతర సాధన, శారీరక దృఢత్వంపై అంకితభావంతో ఆయన ఈ స్థాయికి చేరుకున్నారు. ఇప్పుడు దుబాయ్‌లో తన సేవలను విస్తరించడం ద్వారా కండరాల అభివృద్ధి, శక్తి సామర్థ్యం పెంపు, బరువు నియంత్రణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని



అలవర్చుకోవాలనుకునే వారికి శిక్షణ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కండరాల నిర్మాణమే కాదు.. ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం

ఫిట్‌నెస్‌పై తన అభిప్రాయాన్ని వివరిస్తూ సయ్యద్ అఫ్రోజ్ మాట్లాడుతూ, ఫిట్‌నెస్ అంటే కేవలం కండరాలను పెంచుకోవడం మాత్రమే కాదని, అది జీవితాంతం ఆరోగ్యాన్ని కాపాడుకునే అలవాటని పేర్కొన్నారు.

"ఫిట్‌నెస్ అంటే వేదికపై కండరాలను ప్రదర్శించడం మాత్రమే కాదు. క్రమశిక్షణను అలవర్చుకోవడం, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, దీర్ఘకాలం కొనసాగించగల ఆరోగ్యకరమైన జీవనశైలిని ఏర్పరచుకోవడం కూడా అంతే ముఖ్యం. వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం ద్వారా దుబాయ్‌లోని ప్రజలు తమ ఫిట్‌నెస్ లక్ష్యాలను సాధించేందుకు సహకరించాలను కుంటున్నాను" అని ఆయన తెలిపారు.

ఆరోగ్యంపై అవగాహనకు ప్రాధాన్యం

తన శిక్షణలో భాగంగా క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య పోషకాహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, సరిపడా నిద్రపోవడం, వ్యాయామం తర్వాత శరీరానికి అవసరమైన విశ్రాంతి ఇవ్వడం వంటి అంశాలకు అఫ్రోజ్ ప్రాధాన్యం ఇస్తున్నారు. వ్యక్తిగత శారీరక సామర్థ్యాలు, ఆరోగ్య పరిస్థితులు, లక్ష్యాలకు అనుగుణంగా వ్యాయామ ప్రణాళికను అనుసరించాలని సూచిస్తున్నారు. తక్కువ సమయంలో ఫలితాల కోసం ప్రయత్నించడంకంటే, నిరంతర సాధన ద్వారా శాశ్వతమైన ఆరోగ్యకరమైన అలవాట్లను అభివృద్ధి చేసుకోవడం ముఖ్యమని ఆయన పేర్కొంటున్నారు. కరీంనగర్ నుంచి దుబాయ్ వరకు సయ్యద్ అఫ్రోజ్ సాగిస్తున్న ఈ ప్రయాణం ఆయన వృత్తిపరమైన ప్రస్థానంలో మరో కీలక అడుగు. బాడీబిల్డింగ్‌లో సాధించిన విజయాలు, ఫిట్‌నెస్ రంగంపై ఆయనకున్న నిబద్ధత యువతకు, ఔత్సాహిక బాడీబిల్డర్లకు స్ఫూర్తినిస్తున్నాయి. దుబాయ్‌లో తన అనుభవాన్ని పంచుకుంటూ, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, ఫిట్‌నెస్ సంస్కృతిని ప్రోత్సహించడం తన లక్ష్యమని అఫ్రోజ్ పేర్కొన్నారు.

గంగుల కమలాకర్‌పై ఏఐ ఫేక్ రీల్స్.. బాధ్యులపై చర్యలకు బీఆర్ఎస్ ఫిర్యాదు

- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంతో పార్టీ నాయకుల మనోభావాలు దెబ్బతీసే ప్రయత్నం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 16



కరీంనగర్: కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతతో రూపొందించినట్లు ఆరోపిస్తున్న ఫేక్ రీల్స్‌ను సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పోలీసులను కోరారు. ఈ వీడియోల ద్వారా పార్టీ నాయకుల మనోభావాలను దెబ్బతీయడంతో పాటు, బతుకమ్మ, దసరా పండుగల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నించారని వారు ఆరోపించారు. వాట్సాప్‌లో ప్రచారం చేసినట్లు పేర్కొంటున్న ఈ ఫేక్ రీల్స్ కారణంగా బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య అపోహలు, విభేదాలు ఏర్పడి ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉందని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ జారీ చేసినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. ఏఐ సాంకేతికతను ఉపయోగించి తప్పుడు వీడియోలు రూపొందించి, వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన వారిని గుర్తించి, సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగల సమయంలో ప్రజల మధ్య శాంతి, సామరస్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వీడియోలు, సందేశాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పోలీసు అధికారులు ఈ వ్యవహారంపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.



తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

- యువతకు అండగా మల్లన్న.. క్రీడలతో ఐక్యత, క్రమశిక్షణలి

బిచ్కుంద, అక్టోబర్ 16(ప్రజా తీర్పు):

బిచ్కుంద పట్టణ కేంద్రంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో బిచ్కుందలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల హనుమాండ్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జుక్కల్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, టోర్నమెంట్ నిర్వాహకుడు జాదవ్ ఈశ్వర్ ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. క్రికెట్ వంటి క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, జట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నేటి జెన్-జెడ్ యువత ఆకాంక్షలకు ప్రాధాన్యం ఇస్తూ వారి అభివృద్ధికి మల్లన్న అండగా నిలుస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, ఇలాంటి టోర్నమెంట్లు వారికి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు మంచి అవకాశాన్ని కల్పిస్తాయని నిర్వాహకులు అన్నారు. క్రీడల ద్వారా యువతలో స్నేహభావం, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయని, క్రీడాకారులు ఉత్సాహంగా ఆడి పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

అర్బన్ హౌసింగ్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం...

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 16.



జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశంతో రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజల్లో ఇప్పటివరకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకొని పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కాలనీలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల వారికి ప్రార్థనా స్థలాలు ఏర్పాటు చేసే అంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ సోదరులకు దేవాలయం, ముస్లింలకు మసీదు, క్రైస్తవులకు చర్చి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీలో సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిష్కారానికి మొబైల్ టవర్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలో నివసించే ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ తదితర మౌలిక సదుపాయాలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాలను కూడా దశలవారీగా కల్పిస్తామని చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు రూ.2.77 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం బస్సు సర్వీసును ప్రారంభించడం ద్వారా కాలనీ వాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గృహజ్యోతి పథకం కింద అర్హత ఉన్నప్పటికీ ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని కుటుంబాలు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ వంటి సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటూ, కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, విద్యుత్ శాఖ అధికారులు, హౌసింగ్ అధికారులు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ మాత పూజలతో తాండూర్‌లో ఆధ్యాత్మిక శోభ

- అక్షరాభ్యాసాలతో చిన్నారుల విద్యాభ్యాసానికి శ్రీకారం.. భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 16

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాండూర్‌లోని శక్తి పంచాయతన క్షేత్రం (శ్రీ వాసవి మాత మందిరం)లో శుక్రవారం సరస్వతీ మాత అవతారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మహిళలకు ప్రత్యేకంగా కుంకుమ పూజలు చేపట్టారు. వేద పండితులు దాగం శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణలు, మంగళకర ప్రార్థనల మధ్య పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. సరస్వతీ మాతను జ్ఞానం, విద్య, వివేకం, కళలకు ప్రతీకగా భావిస్తూ భక్తులు ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అక్షరాభ్యాసం చేసిన చిన్నారులు విద్యారంగంలో ఉన్నతంగా రాణించాలని, మంచి విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ అలవడాలని తల్లిదండ్రులు అమ్మవారిని ప్రార్థించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని, పిల్లలు విద్యలో ఉన్నత విజయాలు సాధించాలని అమ్మవారిని వేడుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక చింతనకు, ధర్మమార్గంలో నడిచేందుకు ప్రేరణనిస్తాయని నిర్వాహకులు తెలిపారు. సరస్వతీ మాత అనుగ్రహంతో ప్రతి ఒక్కరిలో జ్ఞానం, వివేకం, సద్బుద్ధి పెంపొందాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యం, ఐకమత్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బోనగిరి చంద్రశేఖర్, కార్యదర్శి డా. అభినవ్ సంతోష్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు కేశెట్టి విజయకుమార్, గందే నవీన్‌కుమార్, కాసం భాస్కర్, పుల్లూరి విఘ్నేష్, గందే శ్రీ సత్యనారాయణ, రాచర్ల మహేష్, కుంకుమ పూజల నిర్వాహకురాలు దాగం మాధవి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి అడ్డుగా ప్లెక్సీలు తొలగించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు ఆర్యవైశ్య సంఘం వినతి

జమ్మికుంట, అక్టోబర్ 16 ప్రజాతీర్పు



జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం కనిపించకుండా అడ్డంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ ప్లెక్సీలను తక్షణమే తొలగించాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాన్ని కప్పివేస్తూ ఏర్పాటు చేసిన ప్లెక్సీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ... జాతిపిత గాంధీజీ విగ్రహం మరుగునపడేలా ప్లెక్సీలు ఏర్పాటు చేయడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ప్లెక్సీలను తొలగించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండ్ల నాగేష్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలో నూతన బతుకమ్మ తెప్పను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) అక్టోబర్ 16

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 13వ వార్డు పరిధిలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ తెప్పను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, పట్టణ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు వీలుగా ఈ బతుకమ్మ తెప్పను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.



దసరా వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- రౌడీ షీటర్లకు కోరుట్ల సీఐ కొమ్ము తిరుపతి హెచ్చరిక

కోరుట్ల, అక్టోబర్ 16 ప్రజాతీర్పు

రాబోయే దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పోలీసు శాఖ అప్రమత్తమైంది.కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొమ్ము తిరుపతి పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కొమ్ము తిరుపతి మాట్లాడుతూ, పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.నేరప్రవృత్తిని విడనాడి సమాజంలో సాధారణ పౌరులుగా జీవించాలని సూచించారు. దసరా పండుగ సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఘర్షణలకు దిగినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి ఘటనల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.ప్రజలందరూ దసరా పండుగను ప్రశాంతంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ శ్యామ్ రాజ్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట మండలంలో ఎక్సైజ్ దాడులు ఇద్దరి పై కేసు నమోదు.

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 16 ప్రజాతీర్పు



ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి, బొప్పాపూర్, గుండారం, తిమ్మాపూర్, పోతిరెడ్డిపల్లి, హరిదాసునగర్, అగ్రహారం గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల పై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో అక్రమంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం విక్రయిస్తున్న రెండు కేసులను గుర్తించి, ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ విజయేందర్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి 180 ఎంఎల్ పరిమాణం గల మొత్తం 38 ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ విజయేందర్ మాట్లాడుతూ ఈ దాడులు మండలంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు అధికారులు తనిఖీలు చేపట్టారు.

కస్టమ్ మిల్లింగ్ మింగిన రైస్ మిల్లర్‌లు

- భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి
- సిండికేట్ గా మారి సర్కార్ కు మొండి చెయ్యి!!!
- డిఫాల్టర్ జాబితాలో పలు రైస్ మిల్లులు
- డిఫాల్టర్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట) అక్టోబర్ 16



ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం ఐకెపి సింగిల్ విండో సొసైటీల ద్వారా ధాన్యము కొనుగోలు చేసి పలు రైస్ మిల్లులకు పంపించగా వాటిని తిరిగి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సి ఐ) కి ధాన్యం ఇవ్వాల్సి ఉండగా రైస్ మిల్లర్లు డబ్బులకు కక్కుర్తి పడి అధిక మొత్తంలో డబ్బులు రావడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రైవేటు పరంగా బియ్యం అమ్ముకున్న పలు రైస్ మిల్లుల బాగోతం వెలుగులోకి వచ్చింది.వివరాలు ఇలా ఉన్నాయి. 2024-25 రబీ సీజన్ లో మండలంలోని అల్మాస్ పూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర పారా బాయిల్డ్ రైస్ మిల్ కు రాష్ట్ర ప్రభుత్వం 11715.160 క్వింటాల్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా 3718.432 క్వింటాళ్ల బియ్యం ఇవ్వాల్సింది పెండింగ్ లోనే ఉంది.రాష్ట్ర ప్రభుత్వానికి 15,76,00167 కోట్ల రూపాయలు, గొల్లపల్లి లో గల శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్ వారు 7052.680 క్వింటాళ్ల బియ్యం ఇవ్వాల్సి ఉండగా ఇంకా 808.997 క్వింటాళ్ల బియ్యం ఇంకా పెండింగ్ లోనే ఉంది ఇట్టి రైస్ మిల్ యాజమాన్యం 3,42,88,116 కోట్ల రూపాయలు పెండింగ్లోనే ఉంది. అదేవిధంగా పదిరలోని శ్రీ లలితా పరమేశ్వరి ఇండస్ట్రీస్ వారు 6654.505 క్వింటాళ్ల బియ్యం ఇవ్వాల్సి ఉండగా 327.088 క్వింటాళ్లు పెండింగ్లోనే ఉంది. వీరు 1,38,63004 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వంకు చెల్లించాల్సి ఉంది. సింగారం గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్ వారు రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 7.50 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉండగా వీటిని చెల్లించకపోవడంతో విజిలెన్స్ అధికారులు మరియు జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ లు తనిఖీ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించగా గతంలో ఇక్కడ మండల తహసిల్దార్ గా పనిచేసి సస్పెండ్ అయిన ద్యావ సుజాత పంచనామా చేసి సంబంధిత శాఖకు రిపోర్టు చేయగా రైస్ మిల్ సీజ్ చేసి ట్రేడ్ లైసెన్స్ ఉన్న యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

డిఫాల్టర్ కు డైరెక్టర్ పదవి

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మండలంలోని ఓ రైస్ మిల్లు తన పేరిట ఉండగా ప్రభుత్వానికి కోట్ల రూపాయల మొత్తంలో చెల్లించాల్సి ఉండగా ట్రేడ్ లైసెన్స్ ఉన్న వ్యక్తికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవి ఇచ్చారు.కొన్ని కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన సదరు రైస్ మిల్లర్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇచ్చారని తెలిసి మండల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

అక్టోబర్ 31 వరకు తుది గడువు

ఎల్లారెడ్డిపేట మండలంలో రాష్ట్ర ప్రభుత్వానికి రైస్ మిల్లర్ లు చెల్లించాల్సిన మొండి బకాయిలు ఈనెల 31 వరకు చెల్లించడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. కానీ పెద్ద మొత్తంలో కస్టమ్ మిల్లింగ్ బకాయి పడ్డ రైస్ మిల్లర్లు ఎవరు కూడా బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడం లేదని తెలిసింది.

12 శాతం మేర జరిమానా

ఎల్లారెడ్డిపేట మండలంలో రాష్ట్ర ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ బకాయి కట్టాలంటే సదర్ రైస్ మిల్లు యాజమాన్యాలు పన్నెండు శాతం మేర బకాయి ఉన్న డబ్బులకు వడ్డీతో కలిపి కట్టవలసిన పరిస్థితి నెలకొని ఉంది.అదేవిధంగా నాలుగు లారీల బియ్యము రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా జరిమానా రూపంలో అదనంగా ఒక్కో లారీ బియ్యం రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది.

స్పెషల్ డ్రైవ్ కు రంగం సిద్ధం

ఎల్లారెడ్డిపేట మండలంలో రైస్ మిల్లర్లు ఈనెల 31వ తేదీ వరకు కస్టమ్ మిల్లింగ్ చెల్లించకుంటే యాజమాన్యాలకు సంబంధించిన రెవెన్యూ రికవరీ (ఆర్ ఆర్ చట్టం) కింద ఆస్తులు జప్తు చేసే అవకాశం ఉందని తెలిసింది. దీంతో పెండింగ్ లో ఉన్న రైస్ మిల్ యాజమాన్యాలు ఆందోళనకు గురవుతున్నట్లు తెలిసింది.

సీజ్ చేసిన రైస్ మిల్ పై మళ్లీ లోన్

ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ శివారులో గల శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్ యజమాని ప్రభుత్వానికి పెండింగ్లో ఉన్న బకాయి చెల్లించలేదని కారణంతో రైస్ మిల్లును విజిలెన్స్ అధికారులు సీజ్ చేయగా మళ్లీ సీజ్ చేసిన రైస్ మిల్ పై సదరూ యజమాని బ్యాంక్ అధికారులను పక్కదోవ పట్టించి సుమారు 80 లక్షల రూపాయలు లోన్ తీసుకున్నట్లు సమాచారం.



నిరుపేద విద్యార్థికి చేయూత

- 25 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించిన ఎస్పీఎఫ్ ట్రస్ట్..

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 16.

జగిత్యాల పట్టణానికి చెందిన భోగ విష్ణువర్ధన్ అనే విద్యార్థికి ఇటీవల వెలువడిన నీట్ ఫలితాలలో ఆదిలాబాద్ రిమ్స్ లో ఎంబిబిఎస్ సీట్ వచ్చింది. కానీ నిరుపేద కుటుంబం, తండ్రి ఆటో డ్రైవర్ గా పని చేయడం, వైద్య విద్య చదవడానికి డబ్బులు లేక నిస్సహాయ స్థితి నెలకొన్నది. ఇట్టి విషయము గత కొన్ని రోజుల క్రితం డాక్టర్ సీటు వచ్చింది... పేదరికం అడ్డొచ్చింది... ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థి... అనే శీర్షికతో పలు వార్తాపత్రికల్లో కథనాలు రావడం జరిగింది. ఇట్టి వార్త కథనాలు తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన శ్యామ్ ప్రసాద్ లాల్ తను మరియు తన మిత్ర బృందం తో నడుస్తున్న శ్యామ్ ప్రసాద్ లాల్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్(ఎస్పీఎఫ్ ట్రస్ట్) ద్వారా సహాయం చేద్దాం అనే ఉద్దేశంతో అబ్బాయి తల్లిదండ్రులతో మాట్లాడి,వివరాలను కనుగొనడం జరిగింది. ఈ మేరకు శుక్రవారం రోజున ఎస్పీఎఫ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ గోనె శ్రీనివాస్ మరియు ట్రస్ట్ బాధ్యులు, జగిత్యాల జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గుగ్గిళ్ళ సత్యం, బట్టు హరికృష్ణ తదితరులు జగిత్యాల కి వెళ్లి జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రసూనాంబ గారి చేతుల మీదుగా అట్టి నిరుపేద విద్యార్థి భోగ విష్ణువర్ధన్ ఎంబిబిఎస్ చదవడానికి 25వేల రూపాయల ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రసూనాంబ మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించి, మంచి డాక్టర్ గా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

టేకులపల్లి సంతలో పోగొట్టుకున్న మొబైల్ బాధితురాలికి అందజేత

పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు, టేకులపల్లి అక్టోబర్ 16



మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన కొట్టే జ్యోతి అనే మహిళ సుమారు ఆరు నెలల క్రితం టేకులపల్లి సంతలో తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు.ఈ విషయమై ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు టేకులపల్లి ఎస్సై మరియు పోలీసు సిబ్బంది సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గాలింపు చర్యలు చేపట్టారు.ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్‌ను శుక్రవారం బాధితురాలు కొట్టే జ్యోతికి అందజేయడం జరిగింది.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి దక్కడంతో బాధితురాలు టేకులపల్లి పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గంభీరావుపేట ఎస్ఐ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు సిరిసిల్ల) అక్టోబర్ 16



గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ పాత్రికేయులపైథర్డ్ డిగ్రీ చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్ ను ఏఆర్ హెడ్ క్వార్టర్స్ కి అటాచ్ చేయడం జరిగిందని, ఈవిషయానికి సంబంధించి విచారణ నిమిత్తం వేములవాడ డీఎస్పీ ని విచారణ అధికారిగా నియమించామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితె శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. గంభీరావుపేట ఎస్.ఐ శ్రీకాంత్ ని లక్ష్యంగా చేసుకొని అసత్య ప్రచారాలు చేస్తూ "ఎక్దం" పత్రికలో వరుస కథనాలు వచ్చిన నేపథ్యంలో పోతురి శేఖర్, రాతిపల్లి సంపత్ లపై గంబిరావుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం వారిని అరెస్టు చేసి తేదీ 13.10.2026 రోజున పోలీస్ స్టేషన్ లో థర్డ్ డిగ్రీ ప్రయోగించి రిమాండ్ కి తరలించారని గంబిరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ అధికారిగా వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు ను నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా) అక్టోబర్ 16

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చీఫ్ ప్లానింగ్, విద్యాశాఖ, కో-ఆపరేటివ్, ఐసీడీఎస్, డీఐఈవో, ఆర్ అండ్ బీ, సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో ?ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక హాజరుయ్యారు ఆమె మాట్లాడుతూ బతుకమ్మ అనేది ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడే పండుగ అని, ఇది తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. వేడుకల విశేషాలు: తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు, సాంప్రదాయ పాటలు, నృత్యాలతో ఈ కార్యక్రమం చాలా ఉత్సాహభరితంగా కొనసాగింది



మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

మైనార్టీ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ రిపోర్టర్) అక్టోబరు 16

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కుట్టుమిషన్లను తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మైనార్టీ మహిళలకు పంపిణీ చేశారు. కుట్టుమిషన్ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్, ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ ఈసా, ముస్కె సాగర్, సర్వర్ బేగ్, కంపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



రహదారి నిర్మాణంతో తీరనున్న రాకపోకల ఇబ్బందులు

- కొమ్ముగూడెం–టేకులపల్లి బీటీ రోడ్డుకు రూ.4 కోట్లు..

అవసరమైన చోట వంతెనల నిర్మాణం

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు

తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబరు 16

తాండూరు మండలం అచలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం నుంచి టేకులపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరైనట్లు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. రహదారి నిర్మాణంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో వంతెనలు, కల్వర్టుల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్‌రావు, అచలాపూర్ సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ బండి పోషం, వార్డు సభ్యులు, స్థానికులు రహదారి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించారు. అవసరమైన చోట వంతెనలు నిర్మించడంతో పాటు రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. న్యాయవాది దుద్దిల్ల అశోక్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. కొమ్ముగూడెం--టేకులపల్లి బీటీ రోడ్డు పూర్తయితే కొమ్ముగూడెంతో పాటు అచలాపూర్ గ్రామాల ప్రజలకు టేకులపల్లి మీదుగా బెల్లంపల్లికి రాకపోకలు సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో తాండూర్ మీదుగా బెల్లంపల్లికి వెళ్లే మార్గంలో రైల్వే కల్వర్టుల వద్ద నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ రహదారి ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడనుంది. అదేవిధంగా అచలాపూర్--కొమ్ముగూడెం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.33 లక్షల నిధులు ఎంఆర్ఆర్ ద్వారా మంజూరైనట్లు తెలిపారు. రోడ్డు పనులకు సహకరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, సంబంధిత అధికారులకు, గట్టు మురళీధర్‌రావుకు అచలాపూర్ గ్రామపంచాయతీ ప్రజల తరపున సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు అక్టోబర్ 16

తెలంగాణసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు ఏరియాలోని స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో సేవా సమితి సభ్యులు, ఉద్యోగుల కుటుంబాలకు చెందిన మహిళలకు బతుకమ్మ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సేవా అధ్యక్షురాలు శ్రీమతి వి. రమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు శ్రీమతి వి. రమ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలను అందంగా పేర్చి బతుకమ్మలను రూపొందించడం ఈ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. మహిళలు బతుకమ్మల చుట్టూ వలయాకారంలో తిరుగుతూ చప్పట్లు కొడుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడటం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. బొడ్డెమ్మతో ప్రారంభమై ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు కొనసాగే ఈ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయమని వివరించారు. బతుకమ్మ పాటలు తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, ఆచార వ్యవహారాలను, సంస్కృతిని ప్రతిబింబిస్తాయని తెలిపారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తోందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా సేవా సెక్రటరీ శ్రీమతి సులక్షణ, సేవా సమితి సభ్యులు, ట్రైనర్స్ , పాఠశాల ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బుట్టి రాజు తండ్రి ని బంధన్ హాస్పిటల్ లో పరామర్శించిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 16 ప్రజా తీర్పు ప్రతినిధి



నర్సంపేట నియోజకవర్గం,దుగ్గొండి మండలం, దేశాయి పెల్లి గ్రామా యువ మోర్చా నాయకులు బుట్టి రాజు తండ్రి ఆరోగ్య సమస్యతో బంధన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా విషయం తెలిసి హాస్పిటల్ కి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

యాసంగి పంటలు వేయొద్దనడం రైతు వ్యతిరేక చర్య!

- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ప్రణాళిక ఏది?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధ్వజం..



(జక్కుల శ్రీకాంత్ కరీంనగర్. ప్రజాతీర్పు) అక్టోబర్ 16:

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నాయని చెబుతూ యాసంగి పంటలు వేయొద్దని రైతులకు సూచించడం సిగ్గుచేటని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన ప్రభుత్వం.. రైతులను ఆందోళనకు గురిచేయడం సరికాదన్నారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

రైతులకు కరెంటు, సాగునీరు అందించాలి

రైతులకు 24 గంటల విద్యుత్తు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం, కొన్ని ప్రాంతాల్లో నాలుగు గంటలే సరఫరా చేస్తోందని రవిశంకర్ ఆరోపించారు. విద్యుత్తు కోతలతో పంటలకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జనరేటర్ల వినియోగంతో అదనంగా రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పంటల సాగును నిలిపివేయాల్సిన పరిస్థితి వస్తే ఎకరానికి రూ.30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టును సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్రంలో ప్రాణహిత, గోదావరి వంటి నదులు ఉన్నప్పటికీ సాగునీటి సమస్యలు ఎందుకు తలెత్తుతున్నాయని రవిశంకర్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును సమర్థంగా వినియోగించుకోవాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టి చెరువులు, కుంటల్లో నీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు సమాచారం ఉన్నప్పుడు కరువు నివారణకు అవసరమైన చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు నిరంతర విద్యుత్తు అందించామని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించామని రవిశంకర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 24 గంటల విద్యుత్తు, మూడు పంటలకు రైతుభరోసా, ఎకరానికి రూ.15 వేల సాయం వంటి హామీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు ఉత్పత్తి, బొగ్గు సరఫరాపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. రైతులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేయడంతో పాటు సాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రవిశంకర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో పెద్దఎత్తున సబ్‌స్టేషన్ల ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, శాతవాహన విశ్వవిద్యాలయ బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి చుక్కా శ్రీనివాస్, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో అమిత్యాకు కాంస్య పతకం

మాస్టర్ తైక్వాండో క్లబ్ విద్యార్థిని ప్రతిభకు ప్రశంసలు

కోరుట్ల, అక్టోబర్ 16 ప్రజాతీర్పు



వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి తైక్వాండో సెలక్షన్స్ కమ్ ఛాంపియన్‌షిప్‌లో కోరుట్లకు చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థిని పోగుల అమిత్యా కాంస్య పతకం సాధించింది. అండర్–17 బాలికల విభాగంలో 52 కిలోల లోపు వెయిట్ కేటగిరీ ఫైటింగ్ పోటీల్లో పాల్గొన్న అమిత్యా తన ప్రతిభను చాటుతూ మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి ఎండీ కాజా చేతుల మీదుగా పతకాన్ని అందుకుంది.రాష్ట్రస్థాయి పోటీల్లో పతకం సాధించి కోరుట్లకు తిరిగి వచ్చిన అమిత్యాను జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి. సంతోష్ కుమార్, కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎస్. సంతోష్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు కోల గంగారావు మాస్టర్లు సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు, తైక్వాండో కోచ్, నేషనల్ రిఫరీ నావనంది రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి పోటీల్లో అమిత్యా కాంస్య పతకం సాధించడం అకాడమీతో పాటు కోరుట్ల పట్టణానికి గర్వకారణమని అన్నారు. క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదలతో క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అమిత్యాను అభినందించి ప్రోత్సహించిన తైక్వాండో మాస్టర్లకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే సమాచారమివ్వండి

- విద్యుత్ శాఖ ఎస్ఈ విజయేందర్ రెడ్డి
- సుందరగిరి,కొండాపూర్ గ్రామాల్లో రైతుల పంట పొలాల పరిశీలన

హుస్నాబాద్ అక్టోబర్ 16 రవీందర్ ప్రజా తీర్పు



విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే సమాచారం ఇవ్వాలని విద్యుత్ శాఖ డిఈ తిరుపతి, ఎస్ ఈ విజయేందర్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి,కొండాపూర్ గ్రామాల్లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో విద్యుత్ శాఖ ఎస్ఈ విజెందర్ రెడ్డి,డీఈ తిరుపతి,ఇందుర్తి ఏఈ అన్వేష్ లు కలిసి స్థానిక పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, విద్యుత్ సరఫరా తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు పొలాల వద్ద ఉన్న రైతులతో నేరుగా మాట్లాడారు.వ్యవసాయానికి అందుతున్న విద్యుత్ సరఫరాపై ఆరా తీస్తూ, రైతులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్లను సైతం పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు లేవని,సరఫరా సజావుగా సాగుతోందని స్పష్టం చేశారు.రైతులకు విద్యుత్ పరంగా ఎలాంటి అంతరాయాలు లేదా సమస్యలు ఎదురైనా,వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల లేదా లైన్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని వారు కోరారు.క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది,స్థానిక రైతులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా ఆలయానికిబోరు ఏర్పాటు చేసిన సర్పంచ్ బోడబాలునాయక్

పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు తీర్పు టేకులపల్లి అక్టోబర్ 16



పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాలతో ముడిపెడుతూ టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ ఆదర్శంగా నిలిచారు.తన పుట్టినరోజు సందర్భంగా శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవి,సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో బోరు ఏర్పాటు చేయించడంతో పాటు,ఆలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్నిచేపట్టారు. జగదాంబ దేవి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలు భక్తులు,స్థానికుల దృష్టినిఆకర్షించాయి. ఆలయానికి వచ్చే భక్తులకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బోరు ఏర్పాటు చేయించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యతనిచ్చారు. పుట్టినరోజు అంటే వేడుకలకే పరిమితం కాకుండా..ప్రజలకు,ఆధ్యాత్మిక క్షేత్రాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని పలువురు అభిప్రాయపడ్డారు.గ్రామ అభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యతనిస్తూ బోడ బాలు నాయక్ ముందుకు సాగడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.జగదాంబ దేవి నవరాత్రి ఉత్సవాల వేళ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నీటి సౌకర్యం,పచ్చదనం పెంపునకు చేపట్టినఈకార్యక్రమాలుభక్తి, సేవాభావం,పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలిచాయి.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని స్థానికులు ఆకాంక్షించారు.సర్పంచ్ బోడ బాలు నాయక్,ఆలయ కమిటీ చైర్మన్ భూక్యా గన్న నాయక్.సేవాలాల్ సేన వ్యవస్థాపకులు దారావత్ ప్రేంచంద్ నాయక్.ఉపసర్పంచ్ వసంత,బేతంపూడి సొసైటీ చైర్మన్.లక్కినేనిసురేందర్, భూక్యా కిషోర్ సింగ్ లాలు నాయక్.స్వామి నాయక్ రమేష్ నాయక్, ఆలయ పూజారి గణేష్ మహా రాజ్.మాజీ ఎంపిటిసి భూక్యా బాలకృష్ణ,సక్రు,గుండా నరసింహ రావు,కృష్ణ,రేణుకా నాగభూషణం,రెడ్డి 3 వార్డు,తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దాడి కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధిస్తూ వరంగల్ రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెల్లడించింది.సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన గూడ రవీందర్‌పై అదే గ్రామానికి చెందిన గూడ సంపత్ దాడి చేసి గాయపరిచిన ఘటనపై 2016లో సంగెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. క్రైమ్ నంబర్ 65/2016గా నమోదైన ఈ కేసులో ఐపీసీ సెక్షన్ 325 రెడ్‌విత్ 34 కింద పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు పూర్తిచేసిన పోలీసులు న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. సీసీ నంబర్ 5255/2022గా విచారణకు వచ్చిన ఈ కేసులో సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయమూర్తి బి.వి.వి. చంద్రప్రసన్న నిందితుడు గూడ సంపత్‌ను దోషిగా నిర్ధారించారు. రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసు దర్యాప్తులో అప్పటి పోలీసు అధికారులు గాలిబ్ షరీఫ్, వి. క్రాంతికుమార్, ఎస్. దీపక్ పాల్గొన్నారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాజేశ్వరి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ మాచర్ల కార్తీక్ (గ్రూప్-2535), కోర్టు లైజన్ ఆఫీసర్ హరికృష్ణ, కోర్టు ప్రాసెస్ సర్వర్ హోంగార్డు సదయ్యలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ప్రత్యేకంగా అభినందించారు.

జమ్మికుంటలో 'గరుడ వస్త్ర సిల్క్స్' ప్రారంభోత్సవం





- ముఖ్య అతిథిగా హాజరై సందడి చేసిన సినీ నటి నభా నటేష్
- షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

జమ్మికుంట అక్టోబర్ 16 ప్రజాతీర్పు రిపోర్టర్ వంశీకృష్ణ

జమ్మికుంట పట్టణంలోని సురక్ష హాస్పిటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 'గరుడ వస్త్ర సిల్క్స్ ఫ్యామిలీ షాపింగ్ మాల్' శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి నభా నటేష్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. కథానాయిక నభా నటేష్ రాకతో జమ్మికుంట పట్టణం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఆమెను చూడటానికి అభిమానులు, స్థానికులు, వస్త్రాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా సినీ నటి నభా నటేష్ మాట్లాడుతూ... "గరుడ వస్త్ర సిల్క్స్ నూతన షోరూమ్‌ను జమ్మికుంటలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ సంప్రదాయ చేనేత చీరలతో పాటు ఆధునిక ఫ్యాషన్ దుస్తుల కలెక్షన్లు అద్భుతంగా ఉన్నాయి.కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ కావలసిన దుస్తులు ఒకే చోట లభించడం విశేషం. జమ్మికుంట ప్రజలందరూ ఈ షోరూమ్‌ను సందర్శించి, ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలి" అని కోరారు.సంస్థ ప్రతినిధులు జక్క రఘునందన్ రెడ్డి, అనంత్ రెడ్డి మాట్లాడుతూ... బనారసీ, కాంచీపురం, ధర్మవరం, గద్వాల్ పట్టు చీరలతో పాటు అత్యుత్తమ నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లోనే అందిస్తున్నామని తెలిపారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ మోలుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ ఎం.డి. జావీద్, కౌన్సిలర్ చందా రాజులతో పాటు సంస్థ నిర్వాహకులు జక్క శమంతకమణి, జక్క మానీషా, జక్క శ్రేయ, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి: వికాస్ రాజ్

(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా ప్రతినిధి)
అక్టోబర్ 16



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, ఉద్యానవన, తాగునీటి సరఫరా, విద్యుత్తు, నీటి పారుదల తదితర అంశాలపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ మేడ్చల్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ లు మను చౌదరి, దీపక్ తివారీ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, టీజీపీసీడిఎల్ చైర్మన్ జితేష్ వి.పాటిల్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. తాగునీటి కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేస్తూ రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నీటి వనరులతో కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వేసవిలో పశువులకు పశుగ్రాసం, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. విద్యుత్ వినియోగంలో పొదుపు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలాలు తగ్గుముఖం పడడంతో నీటి సంరక్షణకు చేపట్టాల్సిన పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు తెలిపారు. జిల్లాలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు సమాచారాన్నిఅందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజల్ అహ్మద్, ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డీఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 2వ బార్ల కేటాయింపు లాటరీలో ఐదుగురు అభ్యర్థుల ఎంపిక

(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 16

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ యూనిట్‌కు సంబంధించి, అలియాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో 2వ బార్ల కేటాయింపు కోసం శుక్రవారం (16-10-2026) ఉదయం 11 గంటలకు జిల్లా కార్యాలయ సముదాయంలో లాటరీ ప్రక్రియ నిర్వహించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి, ఐఏఎస్ గారి సమక్షంలో ఈ ప్రక్రియ చేపట్టారు. ఈ లాటరీలో అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఒక బార్‌కు టోకెన్ నంబర్ 175 కలిగిన శైలజ కాసులవధ ఎంపికయ్యారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండు బార్లకు టోకెన్ నంబర్ 106 కలిగిన కురా జ్యోతి, టోకెన్ నంబర్ 87 కలిగిన సుంకరి సృజన్ కుమార్ ఎంపికయ్యారు. అదేవిధంగా, ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రెండు బార్లకు టోకెన్ నంబర్ 180 కలిగిన ముద్దన రాహుల్ గౌడ్, టోకెన్ నంబర్ 207 కలిగిన రూపాని శివ కుమార్ ఎంపికయ్యారు. మొత్తం ఐదు 2వ బార్ల కేటాయింపునకు సంబంధించి లాటరీ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ తెలిపారు.



ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

- ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు
- వెల్గటూర్ మండలంలో తీవ్ర విషాదకర సంఘటన

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబర్ 16:

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కప్పారావుపేట శాఖాపూర్ గ్రామాల మధ్య ఘోరమైన రోడ్డు ప్రమాద సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంగా వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట గ్రామానికి చెందిన శాతరాజుల కొమురయ్య, ముల్కల శ్రీనివాస్ అను ఇద్దరు స్నేహితులు తమ వ్యక్తిగత పని నిమిత్తం బయటకు వచ్చి, తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో రాష్ట్ర రహదారిపై కరీంనగర్ నుండి ఎదురుగా వస్తున్న కారు వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కారు ముందు భాగం నుజ్జుగా జ్జువగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న శాతరాజుల కొమరయ్య (40) అక్కడికక్కడే మృతి చెందగా, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ముల్కల శ్రీనివాస్ ను హుటాహుటిన స్థానికులు అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ కూడా బ్రతికే పరిస్థితి లేదన్నట్లు గా స్థానికుల సమాచారం. కాగా ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శ్రీ సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన ఏడుపాయల వనదుర్గాభవానీ అమ్మవారు

దుర్గానామస్మరణతో మారుమోగుతున్న ఏడుపాయల పుణ్యక్షేత్రం

పాపన్నపేట /మెదక్, అక్టోబర్ 16 (ప్రజాతీర్పు)



శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత పుణ్యక్షేత్రం లో దేవీశరన్నవ రాత్రుల మహోత్సవాలు వైభవోపేతంగా అంగరంగవైభవంగా దుర్గానామస్మరణలతో భక్తితన్మయంతో మారుమ్రోగుతున్నాయి. దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన శుక్రవారం ఉత్సవ మండపంలో శ్రీ సరస్వతీదేవి అమ్మవారు అలంకారంలో పట్టువస్త్రంలో వన దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం ఆలయ ప్రధాన గర్భాలయంలో శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో అత్యంత అద్భుతంగా ముస్తాబైన వన దుర్గాభవాని అమ్మ వారికి, గోకుల్ షెడ్ లోని ఉత్సవ మండపంలో శ్రీ సరస్వతీదేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితులు,ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల విశేష పూజలు నిర్వహించారుఉత్సవ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కుంకుమార్చన, విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తుల పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. ఏడుపాయల్లో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలతో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.



కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 16.

బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఎంతో ప్రత్యేకమైన పండగ బతుకమ్మ పండుగ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన పేర్లతో బతుకమ్మ పండగ మహిళలు నిర్వహిస్తారని, ఈరోజు ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ (బియ్యం పిండితో వేప పండ్ల ఆకారాలు) కాగా ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునగ, బంతి మరియు రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఆట,పాటలతో పండుగ చేసుకోవడం నిజంగా కన్నులపండుగలా ఉందని ఈ వేడుకల్లో పాల్గొనడం అనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సంబంధిత శాఖ మహిళా అధికారులు,సిబ్బంది ఉత్సాహకంగా బతుకమ్మ పాటలు పడుతూ బతుకమ్మ ఆడారు. మహిళలు బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు, వాగుల వద్ద జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, జిల్లా వైద్య అధికారి సుజాత, సంబంధిత మహిళా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

మసాయిపేట్ ఎమ్మార్వో కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

- తెలంగాణ సాంస్కృతి, మహిళలకు, ఐక్యతకు, వారసత్వానికి ప్రతీక తాసిల్దార్ జ్ఞాన జ్యోతి.
- నిత్యం సమస్యలతో పోరాడే మేము, ఇలాంటి పండుగలు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయి

(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్)
అక్టోబర్ 16



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట మండల కేంద్రంలో మండల కార్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, మహిళలు ఉత్సాహంగా పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వీఆర్ఏ గారు మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పూల పండుగ అని, ప్రకృతిని ఆరాధిస్తూ, పూల అందాలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ఆత్మీయతకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. మన పూర్వీకులు అందించిన సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగలో ఉపయోగించే తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలు ప్రకృతి వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయని, పూలను సేకరించడం, బతుకమ్మలను తయారు చేయడం ద్వారా ప్రకృతితో మన అనుబంధం మరింత బలపడుతుందని తెలిపారు. చెరువులు, నీటి వనరుల పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని సందేశం ఇచ్చారు. బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యత, సంతోషం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ప్రతి ఒక్కరూ ఈ పండుగను ఆనందంగా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వీఆర్ఏ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా అధికారులు సెక్రటరీలు, జి పి ఓ లు, అటెండర్ తో సహా ప్రభుత్వ అధికారులు పాల్గొని విజయవంతం చేశారు.

80 ఫీట్ల రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలి

(నారు కట్ల మధు ప్రజాతీపు రాజన్న సిరిసిల్ల) అక్టోబర్ 16



వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆర్ అండ్ బీ, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అధికారులు, మున్సిపల్, ఎన్ పీడీసీఎల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, తదితర నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని ఆదేశించారు. 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా విద్యుత్ టవర్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసేందుకు కార్మికుల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఆలయ ఈఈ రాజేష్, ఎన్ పీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దేవీ నర్సింగ్ కాలేజ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఉత్సాహంగా నర్సింగ్ విద్యార్థినిల ఆటపాటలు..

పఠాన్ చెరు రూరల్, అక్టోబర్ 16 ప్రజా తీర్పు

పటాన్చెరు మండలం ముత్తంగి పరిధిలోగల దేవి నర్సింగ్ కాలేజ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు కాలేజ్ ఫ్యాకల్టీ స్టాప్ విద్యార్థినిలు ఆటపాటలతో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాలేజ్ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. విద్యార్థినిలు చదువుతోపాటు పండగలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అయన అన్నారు, బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సౌజన్య, ఫ్యాకల్టీలు మహేశ్వరి, శైలజ, అర్చన,సోమ శ్రీ,శేష సాయి, విద్యార్థినిలు స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల : 32 వ డివిజన్ లో దుర్గామాతను దర్శించుకున్న మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్:

(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) అక్టోబర్ 16



మం చిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ రాంనగర్‌లో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న మంచి ర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీమతి సల్ల రమ్య మహేష్,ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు పూదరి తిరుపతి ,మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్ తో కలిసి పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని,అమ్మవారి ఆశీస్సులతో కార్పొరేషన్ లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు కార్పొరేటర్లు ఎంబడి కుమార స్వామి, కర్రె శ్రీనివాస్, ఆలయ కమిటీ భవానీ యూత్ సభ్యులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి వేడుకలు

శేరిలింగంపల్లి, అక్టోబరు 16 ప్రజా తీర్పు

దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్దేవీశరన్నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, లింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన..బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పండుగ వేడుకలను కాలనీ వాసులు భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకుంటున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్,రమేష్, శ్రీశైలం ,నరసింహ,రాజుశెట్టి, భాస్కర్, సిద్దేశ్, ఎల్లేష్ , రాజు ,ప్రవీణ్ , శంకర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నందిగామలో ఘనంగా గౌడ్ హాస్టల్ నూతన భవనం ప్రారంభం

పటాన్‌చెరు, అక్టోబర్ 16 ప్రజా తీర్పు



పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ్ హాస్టల్ భవనాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ , పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంలో గౌడ్ హాస్టల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో ఉంటూ విద్యాభ్యాసం కొనసాగించేందుకు ఇటువంటి వసతి గృహాలు దోహదపడతాయని తెలిపారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు వసతి పరంగా మరింత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భవనాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత విద్యను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

జమ్మికుంట అక్టోబర్ 16 ప్రజాతీర్పు

జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో మెప్మా ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మెప్మా ఇన్‌చార్జి టీఎంసీ మల్లీశ్వరి, మెప్మా సిబ్బంది బతుకమ్మ చుట్టూ తిరుగుతూ సంప్రదాయబద్ధంగా "రామ రామ ఉయ్యాలో" అంటూ చప్పట్లతో బతుకమ్మ ఆటలు ఆడారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి చైర్మన్ ప్రశాంత్ కుమార్, కమిషనర్ మల్లికార్జున స్వామి సైతం ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను మరింత సందడిగా మార్చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వికాస్ , సానిటరీ ఇన్ స్పెక్టర్ ఇల్లందుల రమేష్, కార్యాలయ సిబ్బంది మెప్మా టీఎల్ఎఫ్ ఓబీ కవిత, జ్యోతి, సీఆర్పీలు జ్యోతి, మంజుల, టీఎల్ఎఫ్ ఆర్పీ ప్రవంతి, ఆర్పీలు, ఓబీలు పాల్గొన్నారు.

విదేశీయుల వివరాల నమోదు తప్పనిసరి..

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, హాస్టళ్లు, అద్దె గృహాల యజమానులు, విద్యా, వైద్య సంస్థల నిర్వాహకులు వారి రాకపోకల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతోపాటు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్--2025లోని సెక్షన్ 8 ప్రకారం విదేశీ పౌరులు, రాజ× కార్దుదారులు, నేపాల్, భూటాన్ దేశస్థులు సహా సంబంధిత విదేశీయుల రాక, వెళ్లిపోవడానికి సంబంధించిన వివరాలను వారు వచ్చిన లేదా వెళ్లిన 24 గంటల్లోపు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలి. ఇందుకోసం ఫారమ్--×××(గతంలో ఫారమ్--జ) ఉపయోగించాలని కమిషనర్ తెలిపారు. నిర్ణీత సమయంలో వివరాలను నమోదు చేయకపోతే చట్టంలోని సెక్షన్ 23(బి) ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యక్తిగత లేదా వాణిజ్య వసతి నిర్వాహకులకు ప్రతి ఉల్లంఘనకు కనీసం రూ.50,000 జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. విద్యా, వైద్య సంస్థల నిర్వాహకులకు ప్రతి ఉల్లంఘనకు కనీసం రూ.1 లక్ష జరిమానాతోపాటు నేర విచారణను ఎదుర్కోవాల్సి రావచ్చని స్పష్టం చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విదేశీయులకు వసతి కల్పించే అన్ని సంబంధిత సంస్థలు చట్ట నిబంధనలను పాటిస్తూ, నిర్దేశిత గడువులో వివరాలను నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

కరెంట్ కోత ఎత్తి వేయాలని రైతుల ధర్నా

- బిజెపి ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి
- ఎండుతున్న పంటలు.. కాలుతున్న మోటార్లు
- రైతులను కాపాడాలని కొయ్యల ఏమాజి డిమాండ్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు

మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 16



అప్రకటిత కరెంట్ కోత వల్ల రైతుల పంటలు ఎండుతున్నాయని, లో ఓల్టేజితో పంటలు ఎండుతున్నాయని బిజెపి రాష్ట్ర నేత, జడ్పీటీసీ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల అధ్యక్షులు ఆశన్న ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడించి ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది కొయ్యల ఏమాజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్రకటితంగా కరెంట్ కోత విధిస్తున్నదని, దీనివల్ల రైతుల పంటలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హై ఓల్టేజ్, లో ఓల్టేజ్ వల్ల రోజూ రైతుల పొలాల్లో విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని, దీని వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు విద్యుత్ కోతలు లేవని రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామ స్థాయిలో పర్యటిస్తే రైతుల పంటలు ఎలా ఎండుతున్నాయో అర్థం అవుతుందని తెలిపారు. రైతులకు 12 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎండుతున్న పంటలకు ఎకరానికి 25 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కరెంట్ కోత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ రైతుల బాధలు పట్టక హైదరాబాద్ లో ఉండి ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో బెల్లంపల్లి లో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఇప్పుడు మోసం చేస్తున్నారని అన్నారు. ఆయన్ను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆశన్న, సీనియర్ నాయకులు బొల్లెడ్ల కేశవరెడ్డి, బి సి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రామయ్య యాదవ్, గోవర్ధన్, జిల్లా కార్యదర్శి ఆకుల శంకర్, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు యుగంధర్, బిజెపి నాయకులు సురేష్, మల్లేష్, మహేందర్, డాగయా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ తో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 16



మహిళా పోలీసు సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం మహిళా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, చిన్నారుల సమక్షంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ ఐపిఎస్ గారు ఉత్సవాలను ప్రారంభించి, మహిళా పోలీసు సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మహిళా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి వేడుకలు సిబ్బంది మధ్య ఆత్మీయతను, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని, పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ సంతోషంగా జీవించాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. మహిళా పోలీసు సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడంతో జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు. అందరూ సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమం నందు అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డిఎస్పి నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, మహిళా సూపరింటెండెంట్ లు సబితా రాణి, శ్రీదేవి, మహిళా ఎస్ఐ లు ఝాన్సీ రాణి, తేజస్విని, మహిళా సిబ్బంది అరుణ, కవిత, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

విద్యార్థులు ఇంటర్నెట్, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన "సైబర్ క్రైమ్ -- ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు (ఓటీపీ), బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత ఫొటోలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులను గుడ్డిగా నమ్మవద్దని, ఆకర్షణీయమైన ఆఫర్లు, తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయనే ఆశలకు లోనై మోసపోవద్దని హెచ్చరించారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా సైబర్ ఆర్థిక మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్సై శ్రీనివాస్, ఆర్ఎస్ఐ శివకుమార్, విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో రహత్ ప్రధానమంత్రి పీఎం రహత్ కార్యక్రమం

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 16



మంచిర్యాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి రహత్ పీఎం రహత్ ప్రధానమంత్రి రోడ్డు బాధితులు ప్రమాదాలు హాస్పిటలైజేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ కార్యక్రమంలో అమలు చేయడానికి జిల్లా రాజీవ్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్లు శ్రీ సత్యనారాయణ రాకేష్ పీఎం రహత్ కౌన్సిలర్ శ్రీనివాస్ జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ వెంకట సాయి తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ముఖ్యంగా ప్రధానమంత్రి రోడ్డు బాధితులు సంభవించినప్పుడు ఈ కార్యక్రమంలో ఫిబ్రవరి నెల 13వ తేదీన ప్రధానమంత్రి ప్రారంభించారు ఈ స్కీం ద్వారా ఏ రోడ్డు పైనను ప్రమాదం జరిగిన వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు రోగిని తరలించడం ప్రమాదం జరిగిన మొదటి గంటలోపే బాధితుడికి అత్యవసర చికిత్సలు అందించి ప్రాణాలు కాపాడడం ఈ స్కీం యొక్క ఉద్దేశము ఉచితంగా క్యాష్లేష్ స్కీం ఎలాంటి డబ్బులు లేకున్నా ఉచిత వైద్య సదుపాయాలు ప్రభుత్వ పరంగా అందజేయడం సుమారు 1,50,000 నగదు రహిత చికిత్సలు అందించడం ప్రాణాలు కాపాడడం చేయాలని కోరినారు ఇందులో భాగంగా ఈరోజు ఆరోగ్యశ్రీ వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ఆసుపత్రులు ఐదు ప్రైవేటు ఆసుపత్రులలో క్రిటికల్ ఏది చికిత్సలు అందించడానికి వైద్యులకు మేనేజ్మెంట్కు శిక్షణ ఇప్పించడము స్కీం గురించి తెలియజేయడము పోలీసు డిపార్ట్మెంట్ వైద్య ఆరోగ్యశాఖ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ప్రధానమంత్రి రోడ్డు బాధితుల హాస్పిటల్ ఎడిషన్ చికిత్స మరియు హామీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగినది. ప్రమాదం సంభవించిన నుండి ఏడు రోజులపాటు ఈ చికిత్సలు అందించబడును ఈ కార్యక్రమం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 1 1 2 కు సంప్రదించిన అవగాహన చేపట్టడం జరుగుతుంది.

ములుగు జిల్లా కేంద్రంలో బతుకమ్మ సంబరాల నిర్వహణ

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా మహిళా అధికారులు మరియు సిబ్బంది కోసం బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేశారు. ఈ బతుకమ్మ సంబరాలలో జిల్లా ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి పాల్గొని అందర్నీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరు నాగారం ఏఎస్పీ మనన్ భట్ , డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, ఇన్స్పెక్టర్లు, రిసర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన ?20 లక్షలకు పైగా విలువైన 105 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 16



ప్రజల రక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. ప్రజలు వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో రికవరీ చేసి బాధితులకు తిరిగి అందజేయడంలో సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ విశేష కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ తెలిపారు. ఇందులో భాగంగా సిఈ ఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన ?20 లక్షలకు పైగా విలువైన 105 మొబైల్ ఫోన్లను శుక్రవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ విధంగా 100కు పైగా మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేయడం ఇది 15వ సారి అని తెలిపారు. మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైంది ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత సాంకేతిక యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలక భాగమైందని అన్నారు. కమ్యూనికేషన్‌తో పాటు విలువైన సమాచారం భద్రపరచుకోవడానికి, బ్యాంకింగ్ మరియు ఇతర ఆర్థిక లావాదేవీలు నిర్వహించడానికి మొబైల్ ఫోన్లను విస్తృతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. మొబైల్ ఫోన్లలో వ్యక్తిగత సమాచారం, కుటుంబ సభ్యుల ఫొటోలు, జ్ఞాపకాలు, ముఖ్యమైన పత్రాలు భద్రపరచుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రేమతో బహుమతిగా ఇచ్చిన ఫోన్లు కూడా ఉంటాయని పేర్కొన్నారు. ఇలాంటి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు దాని విలువతో పాటు అందులో ఉన్న విలువైన సమాచారం, జ్ఞాపకాలు కోల్పోయిన బాధ బాధితులకు ఉంటుందని అన్నారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వాటిని గుర్తించి రికవరీ చేస్తున్నదని ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న కొన్ని మొబైల్ ఫోన్లు సుదూర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయినప్పటికీ, సైబర్ వారియర్స్ నిరంతర కృషి, సాంకేతిక విశ్లేషణ ద్వారా వాటిని గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకున్నారని వివరించారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను అసలు యజమానులకు అందజేయడం ద్వారా బాధితులకు సంతోషం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని, ప్రజల రక్షణ కోసం పోలీసులు క్షణక్షణం అప్రమత్తంగా ఉంటారని పేర్కొన్నారు.

సమాజంలో మార్పు తీసుకురావడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

ప్రజలు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల వారికి సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళలు మరియు బాలల రక్షణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. నేరాలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని, నేర ప్రవృత్తి కలిగిన వారిలో మార్పు తీసుకురావడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. సమాజంలో మంచి వైపు నిలుస్తూ, బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించినప్పుడే ప్రశాంతమైన, సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మొబైల్ ఫోన్ల రికవరీ, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలు మరియు బాలల రక్షణతో పాటు డ్రగ్స్ నిర్మూలనకు సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ స్పష్టం చేశారు.

అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురికావద్దు...

ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని ఎస్పీ హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయనే ఆశతో గుర్తుతెలియని వ్యక్తులు సూచించే ఆన్‌లైన్ పెట్టుబడి పథకాలను నమ్మి డబ్బులు పెట్టవద్దని సూచించారు. అలాగే గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపి లు, పిఐఎన్ లు ఇతరులకు తెలియజేయవద్దని అన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.. రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఒక కుటుంబంలో సంపాదించే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రహదారులపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దని సూచించారు. మన అజాగ్రత్త మన ప్రాణాలకే కాకుండా మనపై ఆధారపడిన కుటుంబ సభ్యుల జీవితాలపై కూడా ప్రభావం చూపుతుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని తెలిపారు. మహిళలు, బాలలను పట్ల.. నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు.. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎస్పీ తెలిపారు. మహిళలు, బాలికలపై వేధింపులు, లైంగిక దాడులు, అత్యాచారాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మహిళలను, బాలలను గౌరవించాలని, వారి భద్రతకు బాధ్యత వహించాలని సూచించారు. మహిళలు, బాలికలపై వేధింపులు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు బాధితులు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. ప్రస్తుత సమాజంలో యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.

జిల్లాలో ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని తెలిపారు.

కబడ్డీ అకాడమీ మంజూరు.. హుస్నాబాద్ యువతకు సరికొత్త అవకాశాలు

హుస్నాబాద్ అక్టోబర్ 16 రవీందర్ ప్రజా తీర్పు



హుస్నాబాద్ లో నూతన కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రత్యేక జీవో జారీ చేసింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నెరవేరిన క్రీడా అకాడమీ, బాలబాలికలకు క్రీడల్లో శిక్షణకు అవకాశం కల్పించనున్నారు. 40 మంది క్రీడాకారులకు వసతితో కూడిన కబడ్డీ అకాడమీ ఏర్పాటు నెలకొల్పనున్నారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసి గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ అకాడమీ ఏర్పాటు కావడం గమనార్హం. అయితే కబడ్డీ అకాడమీలో 40 మంది క్రీడాకారులకు అవకాశం ఉండగా ఇందులో 20 మంది బాలురు, 20 మంది బాలికలు ఉంటారు. అలాగే బాలురు, బాలికలకు వేరువేరుగా కబడ్డీ కోచ్ లను నియమించనున్నారు. బాలురు, బాలికల కోసం వేర్వేరుగా వార్డెన్ లతోపాటు గ్రౌండ్స్ మెన్, స్వీపర్, సెక్యూరిటీ గార్డ్ సహా 8 మంది సిబ్బందిని నియమించనున్నారు. ఈ నియామకాలు అన్నీ కూడా ఔట్ సోర్సింగ్ విధానంలో చేపట్టనున్నారు. ఈ కబడ్డీ అకాడమీ ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువ క్రీడాకారులకు కబడ్డీ లో శిక్షణ పొందేందుకు అవకాశాలు మెరుగుపడనున్నాయి. బాలురు, బాలికలకు సమానంగా అవకాశం కల్పించడం ద్వారా క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనుంది. హుస్నాబాద్ ప్రాంతంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కబడ్డీ అకాడమీ ఏర్పాటు కీలక అడుగుగా నిలవనుంది. ఇప్పటికే హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ గుర్తింపు సాధించారు. కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయడానికి హుస్నాబాద్ కబడ్డీ కేంద్రంగా మారనుంది.

శ్రీ మహాశక్తి అమ్మవారి సన్నిధిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి భేటీ

- నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చ

నర్సంపేట అక్టోబర్ 16 ప్రజా తీర్పు ప్రతినిధి



కరీంనగర్ నగరంలోని చైతన్యపురి కాలనీలో కొలువుదీరిన ప్రసిద్ధ శ్రీ మహాశక్తి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో భవానీ దీక్షను ఆచరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు బండి సంజయ్ కుమార్ ని శుక్రవారం బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లిడాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బీజేపీ నర్సంపేట నియోజకవర్గ నాయకులతో కలిసి శ్రీ మహాశక్తి దేవాలయాన్ని సందర్శించి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భవానీ దీక్షలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసి శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో నర్సంపేట నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పలు రాజకీయ, సామాజిక అంశాలతో పాటు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల సమస్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం, నర్సంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ భేటీ సందర్భంగా చర్చించినట్లు పేర్కొన్నారు. వారి వెంట నర్సంపేట నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులు మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి ఎస్ఐగా రాజ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజా తీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన రాజ్ కుమార్ బదిలీపై పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే దిశగా కృషి చేయనున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారం, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై కఠినంగా వ్యవహరిస్తారని పేరుంది... ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే చట్టప్రకారం చర్యలు తీసుకునేలా పనిచేయనున్నారు



బతుకమ్మ ఏర్పాట్లను పర్యవేక్షణ

హుస్నాబాద్ అక్టోబర్ 16 రవీందర్ ప్రజా తీర్పు

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన ముక్కోటి దేవతల పండుగ 'బతుకమ్మ' ఉత్సవాల ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మరియు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సంయుక్తంగా శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పట్టణంలోని ప్రధాన బతుకమ్మ ఘాట్లు, చెరువులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో గుమిగూడే ప్రాంతాలను సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా మున్సిపాలిటీ తరపున అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పండుగ రోజుల్లో పట్టణంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని, బతుకమ్మ ఆడే ప్రాంతాలన్నింటినీ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.




ఘనంగా బతుకమ్మ వేడుకలు

నర్సంపేట రూరల్, అక్టోబర్ 16, ప్రజా తీర్పు ప్రతినిధి:

ఈరోజు ఖానాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి. అద్వైత, ఎంపీఓ సునీల్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ మంగమ్మ, గృహ నిర్మాణ శాఖ ఏఈ నవీన, ఏపీఎం రమాదేవి, ఏపీఓ సునీత, వీవో గ్రూపుల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, మండల స్థాయి సిబ్బంది మరియు వి బి జి రామ్ జీ సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ పూల సేకరణ, పూలతో బతుకమ్మలను పేర్చడం, ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించడం ద్వారా మహిళల్లో ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యతను చాటిచెప్పే గొప్ప పండుగగా నిలుస్తుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుంది.

దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

నర్సంపేట రూరల్, అక్టోబర్ 16, ప్రజా తీర్పు ప్రతినిధి:



నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వర్దెల్లి వెంకటేశ్వర్లు గౌడ్ దశ దిన ఖర్మ కార్యక్రమం శుక్రవారం గ్రీన్ రిసార్ట్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరైకే.శే.వెంకటేశ్వర్లు గౌడ్ చిత్రపటానికిపులమాల వేసినివాళులుఅర్పించారు.అనంతరం ఆయన కుమారులు డాక్టర్ శ్రవణ్ కుమార్ గౌడ్, డాక్టర్ రమేష్ కుమార్ లను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ములుగు ఆసుపత్రి సూపరిండెంట్ గోపాల్, గయినాకలాజిస్ట్ డాక్టర్ భారతి,వీరగోని ప్రవీణ్ గౌడ్,ఎబి ఎన్ కెమెరామెన్ బూర వేణు గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, గుర్రం కృష్ణ మూర్తి గౌడ్,పట్టణ అధ్యక్షులు తాటేటి శ్రీనివాస్ గౌడ్, వీరగోని ప్రవీణ్ గౌడ్, బుర్ర అజయ్ గౌడ్, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్,ముత్యాల కుమారస్వామి గౌడ్ గంధం చంద్ర మౌళి గౌడ్,బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్,పూజారి సురేందర్ గౌడ్,ఎదునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సబ్ స్టేషన్ కు భూమి పూజ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు

రూ.10.30 కోట్లతో సబ్‌స్టేషన్లు...

నిజాంసాగర్, అక్టోబర్ 16ప్రజా తీర్పు):

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించి, వ్యవసాయ పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటమే లక్ష్యంగా జుక్కల్ నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బ్రాహ్మణ్‌పల్లి--ఆరేపల్లి, కాటేపల్లి, లచ్చున్, తడ్గూర్ గ్రామాల్లో మొత్తం రూ. 10.30 కోట్ల అంచనా వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు భూమిపూజ చేశారు. ఈ సబ్‌స్టేషన్ల నిర్మాణంతో ఆయా గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు, సరఫరాలో తరచూ ఏర్పడే అంతరాయాలను తగ్గించేందుకు అవకాశం కలగనుంది. విద్యుత్ సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చిగురుమామిడి మండలంలో భూముల రీ సర్వేపై అవగాహన సదస్సు

హుస్నాబాద్ అక్టోబర్ 16 రవీందర్ ప్రజాతీర్పు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం, రామంచ గ్రామాలను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో భూ భారతి భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించేందుకు శనివారం అక్టోబర్ 17 ఆయా గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు చిగురుమామిడి మండల రెవెన్యూ అధికారి వెల్లడించారు. ముదిమాణిక్యం గ్రామంలో ఉదయం గం. 10 లకు రైతు వేదికలో, రామంచ గ్రామంలో మధ్యాహ్నం గం.12:30లకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ఈ సదస్సులు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ ఏడీ కిషన్ రావు, మండల తహశీల్దార్ కనుకయ్య, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే దీఐ, మండల సర్వేయర్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా భూ భారతి రీ సర్వే కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు, సర్వే నిర్వహణ విధానం, భూముల వివరాల నమోదు, భూ రికార్డుల పారదర్శకతకు సంబంధించిన అంశాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించనున్నారు. భూముల రీ సర్వే ద్వారా భూముల వివరాలు, సరిహద్దులు, విస్తీర్ణం తదితర అంశాలకు సంబంధించిన సమాచారంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, సర్వే ప్రక్రియలో అనుసరించే విధానాలను వివరించనున్నారు. భూ రికార్డులకు సంబంధించి రైతులకు ఉన్న సందేహాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకునేందుకు ఈ సదస్సులు దోహదపడనున్నాయి. భూ భారతి కార్యక్రమంపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవడానికి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి తాసిల్దార్ సూచించింది.కావున ముదిమాణిక్యం, రామంచ గ్రామాలకు చెందిన రైతులందరూ నిర్ణీత సమయానికి సంబంధిత వేదికల వద్దకు చేరుకుని అవగాహన సదస్సుల్లో పాల్గొనాలని, తమ భూములకు సంబంధించిన సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని చిగురుమామిడి మండల రెవెన్యూ శాఖ అధికారి కోరారు.

చెన్నారావు పేట మండలం గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

నర్సంపేట అక్టోబర్ 16 ప్రజా తీర్పు ప్రతినిధి



ఎమ్మెల్యే దొంతిలి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు..చెన్నారావు పేట మండలం గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు.. ఈ రోజు పదహారు చింతల గ్రామం ఖాదర్ పేట గ్రామం జోజిపేట నారాయణ తండా ల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనా కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని అన్నారు..అలాగే మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని వారు అన్నారు.. పదహారు చింతల గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ సుమారు రూ.6.5 లక్షలు మంజూరు ఇచ్చి ప్రారంబించారు.ఖాదర్ పేట గ్రామం లో 10లక్షల విలువ గల మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.. గొల్ల పెల్లి గ్రామంలో బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.. జోజిపేట నారాయణ తండాలో రూ. 15లక్షల సీసీ రోడ్లు మంజూరు చేసిప్రారంబించారు.రూ.6.5లక్షల వాటర్ ప్లాంట్ కి కేటాయించి ప్రారంభించారు.....ఈ కార్యక్రమంలో వీరి వెంట పీసీసీ సభ్యులు నియోజకవర్గ కన్వినర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కౌన్సిలర్లు సొసైటీ చైర్మన్ లు మాజీ ఎంపీపీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అధికారులు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆయా గ్రామాల సర్పంచ్లు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ డైరెక్టర్లు సొసైటీ డైరెక్టర్లు ఆయా గ్రామాల ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020